తీన్మార్
తెలుగు దినపత్రిక

న్యాయ వ్యవస్థపై దాడి వెనక కుట్ర

జగదీప్ ధన్‌కర్ న్యాయవ్యవస్థపై మరో పిడుగు వేశారు. రాష్ట్రాల్లోని చట్టసభల సభాపతుల సమావేశం ప్రారంభోపన్యాసంలో మరోసారి సుప్రీం కోర్టుపై విరుచుకుపడ్డారు. ప్రత్యేకించి రాజ్యాంగ మౌలిక స్వభావానికి సంబంధించిన కేసు తీర్పు స్ఫూర్తికి విరుద్ధంగా మాట్లాడారు. పార్లమెంటు రాజ్యాంగ సవరణలు చేసినా అవి రాజ్యాంగ మౌలిక స్వభావానికి విరుద్ధంగా వుంటే చెల్లవని చెప్పిన కేశవానంద భారతి (1973) తీర్పును వ్యతిరేకించారు. కొన్ని రిజర్వేషన్ సవరణలను, జ్యుడిషియల్ కమిషన్ (ఎన్ జాక్) బిల్లును సుప్రీం కోర్టు ఈ కారణంతోనే కొట్టేసింది. జ్యుడిషియల్ కమిషన్ సవరణ చట్టం బదులు కేంద్రం నియామకాల కమిషన్ చట్టం తెచ్చింది. ఇది విచారణలో వుంది. ఇలాంటి తరుణంలో జగదీప్ ధన్‌కర్ ఇంత తీవ్ర వ్యాఖ్యలు చేయడం యాదృచ్ఛికం కాదు. దేశ సార్వభౌమత్వం, ప్రజాస్వామ్యం లౌకికతత్వం, సమాఖ్య తత్వం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, స్వతంత్ర న్యాయవ్యవస్థ వంటివి రాజ్యాంగ మౌలిక లక్షణాలు. రాజ్యాంగంలో ఉన్న హక్కులు, స్వేచ్ఛలు విస్తరించడం తప్ప విఘాతం కలిగించకూడదనేది మరో సూత్రం. వీటన్నిటికి అడుగడుగునా దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వానికి ఈ తీర్పు కంటకంగా వుండటంలో ఆశ్చర్యం లేదు. అయితే ఆ మాటలు రాజ్యాంగ పదవుల్లో వున్న వారి ద్వారా, సభాపతుల ద్వారా చెప్పించడం ఒక వ్యూహం. అత్యున్నత న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి వ్యతిరేకంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ నిరంతరం మాట్లాడే తీరు అత్యంత అభ్యంతరకరంగానూ ఆందోళనకరంగానూ తయారైంది. స్వతహాగా సీనియర్ న్యాయవాది అయిన ఆయన ఇవేవీ అమాయకంగానో వ్యక్తిగతంగానో మాట్లాడటం లేదు. దేశంలో రాజ్యాంగం రీత్యా ద్వితీయ స్థాయిలో వున్న ధన్‌కర్ రాజకీయ కోణం పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా వుండి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వానికి ప్రబల శత్రువుగా వ్యవహరించినప్పుడే స్పష్టమైంది. కాకుంటే మమత కూడా తక్కువ తినలేదు గనక పరస్పర ఘర్షణ కింద నడిచిపోయింది. ఇందుకు మెచ్చిన ప్రధాని తనను ఏకంగా ఉపరాష్ట్రపతిని చేశారు. ఇందుకు తగినట్టే ధన్‌కర్ రాజ్యసభ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి ప్రసంగంలోనే సుప్రీం కోర్టు తీరుపై ధ్వజమెత్తారు. నేషనల్ జ్యుడిషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (ఎన్ జాక్) ఏర్పాటు చేస్తూ ఉభయ సభలు చట్టం చేస్తే సుప్రీంకోర్టు ఎలా కొట్టివేస్తుందని...ఆ స్థానంలో జడ్జిలతో కూడిన కొలీజియం న్యాయమూర్తుల నియామకానికి సిఫార్సులు చేయడం ఏ విధంగా సమంజసమని తీవ్రంగా విమర్శించారు. ఈ విధంగా పార్లమెంటు శాసనాన్ని ఆపేసేట్టయితే ఇది ప్రజాస్వామ్య దేశమెలా అవుతుందని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలకు ముందు, తర్వాత కూడా న్యాయశాఖామంత్రి కిరణ్ రిజిజు కొలీజియం వ్యవస్థపై దాడిచేస్తూనే వున్నారు. ఆఖరుకు సుప్రీం కోర్టు చిన్నా చితకా కేసులు, బెయిలు కేసులు విచారణ చేస్తూ సమయం వృథా చేయడం వల్లనే కేసులు పేరుకుపోతున్నాయని ఆరోపించారు. ఇందుకు సమాధానంగా సిజెఐ చంద్రచూడ్ మాకు ఏ కేసు ఎక్కువా కాదు, తక్కువా కాదు అని తేల్చిచెప్పారు. ప్రజల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛను కాపాడ్డం కంటే తమకు గొప్ప బాధ్యతలేవీ వుండబోవని స్పష్టం చేశారు. కొలీజియం సిఫార్సులపై ఎడతెగని జాప్యం (సిట్టింగ్ ఓవర్) సమాచారమైనా ఇవ్వకపోవడం ఏమిటని మరో కేసులో సుప్రీం కోర్టు ప్రశ్నించింది. కొలీజియం సిఫార్సులు ఆపడమే గాక కేంద్రం తనుగా పదిమందికి పైన పేర్లను జడ్జిల నియామకం కోసం సిఫార్సు చేసిందని వెల్లడించింది. వీటిపై వ్యాఖ్యానానికి నిరాకరించింది. మరోవైపున కేంద్ర న్యాయవాది కొలీజియం పంపిన పేర్లను తప్పక పరిశీలించి సత్వర నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోవడమే గాక కొంతవరకూ గట్టిగా వ్యవహరించడం వల్లనే ఈ మాత్రం దిగివచ్చారని పరిశీలకులు, న్యాయనిపుణులు అభిప్రాయపడ్డారు. అయితే ఏదో మెరుగవుతుందనే అంచనాలు వమ్ము చేస్తూ జగదీప్ ధన్‌కర్ న్యాయవ్యవస్థపై మరో పిడుగు వేశారు. రాష్ట్రాల్లోని చట్టసభల సభాపతుల సమావేశం ప్రారంభోపన్యాసంలో మరోసారి సుప్రీం కోర్టుపై విరుచుకుపడ్డారు. ప్రత్యేకించి రాజ్యాంగ మౌలిక స్వభావానికి సంబంధించిన కేసు తీర్పు స్ఫూర్తికి విరుద్ధంగా మాట్లాడారు. పార్లమెంటు రాజ్యాంగ సవరణలు చేసినా అవి రాజ్యాంగ మౌలిక స్వభావానికి విరుద్ధంగా వుంటే చెల్లవని చెప్పిన కేశవానంద భారతి (1973) తీర్పును వ్యతిరేకించారు. కొన్ని రిజర్వేషన్ సవరణలను, జ్యుడిషియల్ కమిషన్ (ఎన్ జాక్) బిల్లును సుప్రీం కోర్టు ఈ కారణంతోనే కొట్టేసింది. జ్యుడిషియల్ కమిషన్ సవరణ చట్టం బదులు కేంద్రం నియామకాల కమిషన్ చట్టం తెచ్చింది. ఇది విచారణలో వుంది. ఇలాంటి తరుణంలో జగదీప్ ధన్‌కర్ ఇంత తీవ్ర వ్యాఖ్యలు చేయడం యాదృచ్ఛికం కాదు. దేశ సార్వభౌమత్వం, ప్రజాస్వామ్యం లౌకికతత్వం, సమాఖ్య తత్వం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, స్వతంత్ర న్యాయవ్యవస్థ వంటివి రాజ్యాంగ మౌలిక లక్షణాలు. రాజ్యాంగంలో ఉన్న హక్కులు, స్వేచ్ఛలు విస్తరించడం తప్ప విఘాతం కలిగించకూడదనేది మరో సూత్రం. వీటన్నిటికి అడుగడుగునా దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వానికి ఈ తీర్పు కంటకంగా వుండటంలో ఆశ్చర్యం లేదు. అయితే ఆ మాటలు రాజ్యాంగ పదవుల్లో వున్న వారి ద్వారా, సభాపతుల ద్వారా చెప్పించడం ఒక వ్యూహం. చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, న్యాయవ్యవస్థ మూడు అంగాలు. వీటిలో దేనికది స్వతంత్ర ప్రతిపత్తి కలిగివుంటుంది. అదే సమయంలో ఎవరైనా రాజ్యాంగ పరిధిలోనే పనిచేయవలసి వుంటుంది. 368వ అధికరణం రాజ్యాంగ సవరణ హక్కు పార్లమెంటుకు ఇస్తుంది. కొన్నిటికి రాష్ట్రాల ఆమోదం కూడా కావాలి. కొన్నిటికి పార్లమెంటు ఉభయసభలు చేస్తే చాలు. ఏది ఏమైనా రాజ్యాంగ పరిధిలో సవరణలుండాలి. 1973లో కేశవానంద భారతి తీర్పు వచ్చినా 1975లో రాజ్యాంగం ద్వారానే ఇందిరాగాంధీ ఎమర్జన్సీ విధించారని మర్చిపోరాదు. ఆ సమయంలో 42వ రాజ్యాంగ సవరణ పేరిట దాన్ని పూర్తిగా మార్చి ఏకపక్ష రాజ్యానికి బాట వేసుకున్నారు. 1977లో దేశ ప్రజలు ఇందిరాగాంధీని ఓడించిన తర్వాత వచ్చిన జనతా ప్రభుత్వం వాటిని మళ్లీ మార్చి ఎమర్జన్సీ విధించే అవకాశాన్ని లేకుండా చేసింది. రాజ్యాంగంలోనే 13వ అధికరణం పౌరుల హక్కులను హరించే సవరణలు చెల్లబోవని చెబుతున్నది. కనుక కేశవానంద భారతి కేసు తీర్పు కన్నా ముందే 13వ అధికరణం కూడా రాజ్యాంగ సవరణపై పరిమితులు విధిస్తున్నది. ఇక స్వతంత్ర న్యాయవ్యవస్థ అనేది కూడా రాజ్యాంగ మౌలిక లక్షణాల్లో ఒకటి.

కార్పెంటర్ షాపులకి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవద్దు

– సీఐటీయూ

నలగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): పట్టణంలో మునిసిపాలిటీ వారు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మా కార్పెంటర్ షాపులను అడుగుతున్నారని కార్పెంటర్ లు ఎవరు ట్రేడ్ లైసెన్స్ తీసుకోరని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీమ్ తెలిపారు. మంగళవారం తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ మున్సిపాలిటీ ముందు ధర్నా నిర్వహించి అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. రోజువారి కూలిగా భవన నిర్మాణ రంగంలో వస్తున్న కొద్దిపాటి పనిని షాపు పెట్టుకుని జీవనం కొనసాగి స్తున్న మేము ట్రేడ్ లైసెన్సు తీసుకోవడం, దానికి సంబంధించిన ఫీజులు చెల్లించడం చేయలేము. నల్లగొండ పట్టణంలో కమ్మరి వడ్రంగి కులస్తులు మరియు ఇతర కులాలకు చెందిన వారు కూడా ఈ కార్పెంటర్ వృత్తి ద్వారా జీవనోపాధి పొందుటకు షాపులు పెట్టు కున్నారు. వీరి వృత్తి బిల్డర్లు మరియు కాంట్రాక్టర్ల చేతిలో బతుకు అయింది ఇంతే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులు రావడంతో పనులు దొరకక వీరంతా కూడా తక్కువ కూలిరేట్లకు పనులు చేస్తూ షాపుల కిరాయిలు కూడా కట్టడం ఇబ్బందికరంగా మారింది. అదేవిధంగా మా యొక్క కార్పెంటర్లకు గడిచిపోయిన 20 సంవత్సరాల క్రితం గవర్నమెంట్ కేటగిరి ఫోర్త్ కింద మాకు కరెంటు సబ్సిడీ వర్తింప చేసింది కానీ ఇప్పటివరకు కార్పెంటర్లకు సబ్సిడీ వర్తింప చేయలేకపోయారు కావున సొంత షాప్ వారికి కాకుండా రెంటుకు ఉండే వారికి కూడా కరెంటు సబ్సిడీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వృత్తి పనిముట్ల కొరకు బీసీ బంధు లక్ష రూపాయలు ఆన్లైన్లో అప్లై చేసుకున్న కార్పెంటర్ లందరికీ వర్తింప చేయాలని కోరారు. అదేవిధంగా మా వృత్తి దుమ్ము చెత్త తో కూడిన పని కావున మా షాపుల పక్కన నివసించే వాళ్ళతో మాకు సమస్యగా ఉన్నది కావున మా కార్పెంటర్ షాపులకు సపరేటుగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇవ్వాలని కోరారు. నల్లగొండ పట్టణంలో రఘురామ కాంప్లెక్స్ లో ఒకే దగ్గర 30 నుండి 35 కార్పెంటర్ షాపులు ఉన్నాయి. అక్కడ ఉండే మరియు వచ్చి పోయే కార్పెంటర్లు వాళ్ల కొరకు మూత్రశాలలు మరుగుదొడ్లు త్రాగునీరు లాంటి వసతులు చేయవలసినదిగా కోరారు. కార్పెంటర్ లు చేసేది వ్యాపారం కాదు తను బ్రతుకుతూ మరొకరికి ఉపాధి కల్పిస్తూ జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడం కార్పెంటర్ లకు ఆర్థికంగా భారం అవుతుందని అన్నారు. కార్పెంటర్లకు ట్రేడ్ లైసెన్స్ విధానం రద్దు చేసికార్పెంటర్ వృత్తి ని కాపాడలని, కార్పెంటర్ వృత్తి పనిముట్ల కొరకు బీసీ బందు లక్ష రూపాయలు కార్పెంటర్ లందరికీ ఇవ్వాలని, కార్పెంటర్ షాపులు అద్దెకు ఉండే వారికి కూడా కేటగిరి ఫోర్త్ కింద కరెంటు సబ్సిడీ వర్తింప చేయాలని, పట్టణంలో మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సామూహిక మడిగలలో కార్పెంటర్లకు షాపులు కేటాయించాలని, కార్పెంటర్లకు ప్రభుత్వమే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇవ్వాలని, రఘురామా కాంప్లెక్స్ లో కార్పెంటర్ల సముదాయం ఎక్కువగా ఉంటుంది కావున అక్కడ మరుగుదొడ్లు మూత్రశాలలు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నల్గొండ పట్టణాధ్యక్షుడు సలివొజు సైదాచారి, కార్యదర్శి దాసోజు ప్రభుచారి, యూనియన్ ఉపాధ్యక్షులు ఎండి షంషుద్దీన్, బైరోజు ఆంజనేయు, గుంటోజు సోమయాచారి, యూనియన్ సహాయ కార్యదర్శి మారోజు బ్రహ్మాచారి, యూనియన్ ఉపాధ్యక్షులు గడగోజు శ్రీనివాస చారి, యూనియన్ ప్రచార కార్యదర్శి మేడారం నరసింహాచారి, యూనియన్ కార్యవర్గ సభ్యులు మట్టోజు శ్రీనివాస చారి, బత్తినోజు సైదాచారి, యూనియన్ కార్యవర్గ సభ్యులు మరియు కార్పెంటర్ వర్క్ సీనియర్ మేస్త్రిలు, వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కమ్మరి, వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్
CITU
BCWU

తెలంగాణ కమ్మరి, వడ్రంగి
కార్పెంటర్ వర్కర్స్ యూనియన్
నల్లగొండ కమిటి
BCWU

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రూ.6 వేల కోట్లను విడుదల చేయాలి

– రామన్నపేట సుభాష్ సెంటర్లో రాస్తారోకో

– ఇవ్వకపోతే ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తాం

– రామన్నపేటలో బిసి సంఘం, బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న రూ.6 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని రామన్నపేటలో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలని చుట్టూ ఉన్న గ్రామాల నుంచి కాలేజ్ టైంలో బస్సులు నడపాలని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీఎస్పీ పార్టీ మండల ప్రెసిడెంట్ మేడి సంతోష్ కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజులు ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తుందని అన్నారు. స్వైవర్లకు, ఫ్లైఓవర్లకు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇచ్చేందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది. ఈ ప్రభుత్వం, తెలంగాణ కోసం 1400 మంది విద్యార్థులు అమరులై కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్యార్థులు బిచ్చం ఎత్తుకునే పరిస్థితి తయారయింది రాష్ట్రంలో ఈ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో కేజీ టు పీజీ ఉచిత విద్య నిరుద్యోగులకు రూ.3000/– నిరుద్యోగ భృతి అని ఓట్లు వేయించుకొని గెలిసాక అవన్నీటిని తుంగలో దొరికింది సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది. ఆర్.కృష్ణయ్య కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం మాయం చేసింది రాజకీయంగా ఆర్థికంగా విద్యా వైద్య పరంగాఎస్సీ,ఎస్టీ, బీసీలకు ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలని, నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలనీ, కేజీ టు పీజీ ఉచితవిద్య అమలు చేయాలనీ, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలనీ, మెగా డీఎస్సీ ని వేయాలని జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఎస్పీ మండల్ మహిళా అధ్యక్షురాలు కక్కరేని శిరీష, గట్టు రమేష్, బందెల అనిత, మేడి నరేష్, మాదం లింగస్వామి, సిరిపురం కర్రేమహేష్, నరసింహ యాదవ్, భాస్కర్, రమాదేవి, ఉదయ్ శ్రీ, కృష్ణవేణి, ప్రత్యూష, వంశీ, మనిత, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్ హమాలి కూలి రేట్లు పెంచాలి

– వలస కూలీల కు మౌలిక సదుపాయాలు కల్పించాలి

– సిఐటియూ

అక్టోబర్ 3న
బ్లాక్ 'డే'
సంయుక్త కిసాన్ మోర్చా - కార్మిక సంఘాలు

నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): రైస్ మిల్ రంగంలో పనిచేస్తున్న హమాలీల కూలీల ఒప్పంద గడు మార్చి 31 ముగిసిన నేటికీ కూలినట్లు పెంచకపోవడం సరి కాదని తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రైస్ మిల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ నియోజకవర్గం విస్తృత సమావేశం దొడ్డి కొమరయోభవన్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ 2023 మార్చి 31 తో నల్గొండ నియోజకవర్గ రైస్ మిల్ అమాలి కూలి రేట్ల ఒప్పంద గడువు ముగిసిందని అనేకమార్లు నోటీసులు ఇచ్చిన పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచడం లేదని అన్నారు. నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ, దేవరకొండ మల్లేపల్లి ఆలియా అన్ని ప్రాంతాల్లో కూలి రేట్లు పెరిగినప్పటికీ నల్గొండ నియోజకవర్గంలో రైస్ మిల్ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హమాలీలకు రేట్లు పెంచడం లేదని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం నుండి వలసలు వచ్చి రైస్ మిల్లుల దగ్గర పనిచేస్తున్న వలస కార్మికులకు యాజమాన్యాలు కల్పించవలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. ప్రమాదాల్లో మరణించినప్పుడు ఎలాంటి నష్టపరిహారాలు ఇవ్వకుండా కుక్క సృష్టి గోడ అవుతల వేసిన చందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వలస కార్మికుల తోటి సెలవు దినములలో అదుపు పని గంటలు చేయించుకుంటూ వేతనాలు సరిగ్గా చెల్లించడం లేదని అన్నారు. వలస కార్మికుల రక్షణ చట్టం ప్రకారం కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత రైస్ మిల్ యాజమాన్యాలపై ఉందని అన్నారు. తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ఈ సమావేశానంతరం యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వాలని అక్టోబర్ 18 తర్వాత ఏ రోజు నుండైనా పూర్తిగా రైస్ మిల్లులు పని బంద్ చేసి నిరసన తెలపాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. యాజమాన్యాలు స్పందించి వెంటనే ఈలోపు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి మిర్యాలగూడ పెరిగిన విధంగా నల్లగొండలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలి ఫెడరేషన్ జిల్లా కోశాధికారి సాగర్ల యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రైస్ మిల్లు హమాలీ మేస్త్రీలు నెలకొందరాశి లింగయ్య, దొమ్మాటి సైదులు, బురకల నరసింహ, కాడింగ్ బిక్షం, సూరజ్ పటేల్, మితిలేష్, వీర కిషోర్, కపిల్, నందు, తిలక్ పటేల్, ధర్మవీర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ట్రైబల్ యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

– ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగొని శివ కృష్ణ

– ఎబివిపి ప్రాతినిధ్యంతో చిరకాల స్వప్నం సహకారం

– ములుగు గిరిజన విశ్వవిద్యాలయం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (తీన్మార్ న్యూస్): అఖిల భారతీయ పరిషత్ గతంలో తెలంగాణ రాష్ట్రంలో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అనేక రకాల కార్యక్రమాలు, ఉద్యమాలు చేయడం జరిగిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగొని శివ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్రైబల్ యూనివర్సిటీ ని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని ఇది భారతీయ జ్ఞాన పరంపరకు ఒక కొనసాగింపు అని అదేవిధంగా దేశవ్యాప్తంగా మొట్టమొదటిసారి సమ్మక్క–సారక్క అని ఒక గిరిజన మహిళల పేరు మీద విశ్వవిద్యాలయం పెట్టడం అనేది ఎన్నో సంవత్సరాల పాటు చరిత్రలో నిలిచిపోతుందని దీనిని అభినందిస్తూ గౌరవనీయులు ప్రధానమంత్రి మోదీ కి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ముఖ్యంగా విద్యార్థినిల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. గిరిజన సాహిత్యం, కళలు, జీవన విధానం, జీవనశైలి, గిరిజన జ్ఞాన సంపద, ఆచార వ్యవహారాల్లో ఉన్న శాస్త్రీయత ఇవన్నీ కూడా రేపటి రోజుల్లో అనేక కోర్సులలో భాగమవుతాయని అన్నారు. మొదటి నాగరికతను సృష్టించేది గిరిజనులే ఎప్పటికైనా ఆ నాగరికతనే పరంపరాగతంగా ఆధునిక నాగరికతగా పరునవిల్లుతుంది అనే అంశాన్ని అర్థం చేసుకొని మూలవాసులు ఆదివాసీల యొక్క పరంపరను గమనించి వారి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు ఎంతోమంది ట్రైబల్స్ వారి యొక్క ఉన్నతి కోసం వారిని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దే విధంగా ఉన్నతమైన పరిశోధనలు చేయగలిగి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా వారి యొక్క అభ్యున్నతి కోసం వారికి ఉన్నతమైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, అనేక సార్లు పలు రకాలుగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అనేకసార్లు అధికారులను కలవడం కేంద్ర ప్రభుత్వానికి విన్నపించుకోవడం జరిగిందని, వాటి ఫలితంగా పాలమూరులో జరిగిన ప్రజా గర్జన కార్యక్రమంలో నరేంద్ర మోదీ గిరిజనులకు ఆరాధ్య దైవాలు అయినా సమ్మక్క సారక్కల పేరుతో ట్రైబల్ యూనివర్సిటీ ప్రకటిస్తూ 900 కోట్ల రూపాయలు కేటాయిస్తామని ప్రకటించడం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విజయంగా భావిస్తుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న గిరిజన బిడ్డల ఉన్నతమైన భవిష్యత్తు ఆశయాన్ని ట్రైబల్ యూనివర్సిటీని ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. ముఖ్యంగా గిరిజనుల ఆరాధ్య దైవం అయిన తెలంగాణ ఆదర్శ స్త్రీ మూర్తులు తెలంగాణ ఆడపడుచుల పౌరుషానికి ప్రతీకలు, ఆదివాసీల ఆరాధ్య దైవంగా పేరొందుతున్న సమ్మక్క–సారక్కల పేరు మీద యూనివర్సిటీ పెట్టడం ఇది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం ఈ యొక్క నిర్ణయాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ స్వాగతిస్తుంది అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఆటంకాలు కల్పించకుండా యూనివర్సిటీ కి సంబంధించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ కావలసినటువంటి పరిపాలన పరమైన అనుమతులు అన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుంది అన్నారు.

ఆశ వర్కర్లు ఎదురుకొంటున్న సమస్యలను పరిష్కరించాలి

– దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ముందు వారి హక్కులకై పోరాటం చేస్తున్న ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఏపల్లి జెడ్పి ఫ్లోర్ లీడర్ శోభరాణి–ఏవి రెడ్డి, పీసీసీ సభ్యులు పిఎసిఎస్ ఛైర్మెన్ జాల నర్సింహ రెడ్డి, ఎంపీపీ భవాని–పవన్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యూనుస్, చందంపేట మండల అధ్యక్షుడు బద్యా నాయక్, ఎన్ఎస్యుఐ నియోజకవర్గ అధ్యక్షులు నేనవాత్ కుమార్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకలి అశోక్ గౌడ్, ఒమెర్, అంకురి ప్రసాద్, గిరి యాదయ్య, ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై అధికారుల వేధింపులు ఆపాలి

– సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ గౌడ్

ఆలేరు, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పై అధికార వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. అంగన్వాడి ఉద్యోగులు 22 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయకుండా దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ఉన్నదని ఆయన అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు వారిని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్కు 10 లక్షలు ఆయాలకు రూ.500000/- ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సమస్యలు పరిష్కారం చేయకుండా అంగన్వాడీ ఉద్యోగులను రెచ్చగొట్టే విధంగా సెంటర్ల తాళాలను అంగన్వాడీ ఉద్యోగులను రెచ్చగొట్టే విధంగా చర్యలను మానుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం ఏ విధంగా చర్యలు తీసుకొని ఆయన కోరారు. లేని యెడల సంబరశీల పోరాటాల నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మ, రమా, లక్ష్మి, మంజుల, మనోరమ్మ, అనూష, సరిత, భారతి, నవీన, రేణుక, రత్న, బలమని, పుష్పలత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థంగ నిర్వహించిన క్రీడల పోటీలు

– తొమ్మిదవ జాతీయ కరాటే ఛాంపియన్షిప్ ట్రోఫీ అందుకున్న

– పెబ్బేర్ శ్రీ రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు

– ట్రోఫి అందజేసిన చెలిమిళ్ల కరాటే మాస్టర్ మహేష్

పెబ్బేరు, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ పటాన్ చెరువు పట్టణంలో జిహెచ్ఎంసి మల్టీ పర్పస్ కాంప్లెక్స్ హాల్లో గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్వహించిన జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన పెబ్బేర్ శ్రీ రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ చాటారు. పెబ్బేరు పట్టణానికి 2 స్వర్ణ పతకలు, 3సిల్వర్ పతకలు, మరియు 4రజిత పతకలు సాధించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర స్కూల్ డైరెక్టర్ రామన్ గౌడ్, ప్రిన్సిపల్ బిజేస్, తో పాటు పెబ్బేర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్, మరియు కౌన్సిలర్లు గోపి బాబు, సుమతి ఎల్లయ్య, అశ్విని సత్యనారాయణ, సంతోష్, ఐజాక్ మరియు శ్రీ రాఘవేంద్ర స్కూల్ బృందం తో పాటు కరాటే మాస్టర్లు మహేష్ మరియు తరుణ్ పాల్గొన్నారు.

రఘునాధపురం ను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

– జాయింట్ యాక్షన్ కమిటీ

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రఘునాధపురం గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షాల నాయకులు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రఘునాధపురం గ్రామానికి పరిసరప్రాంతల్లోని గ్రామాల ప్రజలకు పరిపాలన సౌలభ్యం కొరకు ప్రభుత్వం వెంటనే "రఘునాధపురం" గ్రామం ను నూతన మండలంగా ఏర్పాటు చేసి, ప్రభుత్వ గెజిట్ ను విడుదల చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. ప్రజల సౌకర్యార్థం రఘునాధపురం గ్రామంను మండలంగా ఏర్పాటు చేయాలని గత 420 రోజులుగా రఘునాధపురం గ్రామం తో పాటు పరిసరాల్లోని చల్లూరు, కాల్వపల్లి, బసంతాపురం, దూది వెంకటాపురం, గౌరాయపల్లి, సాదువెల్లి, తదితర గ్రామాల ప్రజలు "జాయింట్ యాక్షన్ కమిటీ" గా ఏర్పడి శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేసారని వారు కలెక్టర్ కు వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని రఘునాధపురం గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించే విధంగా ప్రభుత్వానికి నివేదికను సమర్పిచాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, రఘునాధపురం ఎంపిటిసి బుడిగె రేణుకా పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కట్కం వెంకటేష్, నాయకులు బందెల యాదగిరి, కలకుంట్ల కొమురయ్య, చల్లూరు చిన్న పోచయ్య, గుర్రం సిద్దిరాములు, రచ్చనర్సింహులు, బింగి పాండు, పీర్లపల్లి స్వామి , మండలం లోని అన్ని గ్రామాల జేఏసీ నాయకులు, అఖిలపక్ష నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పనికి వెళ్లకుంటే ఉపాధి రద్దు

సిరిసిల్ల: నిరుపేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)లో కేంద్రం పలు మార్పులు చేపట్టింది. ఈ పథకం ప్రవేశపెట్టి 17 ఏళ్లు పూర్తయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ఈ పథకం విస్తృతి తగ్గుతోంది. ఇటీవల కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపుల్లో కోత విధించింది. అది మరవక ముందే పనికి వెళ్లని కూలీలను తొలగించే ప్రక్రియను ప్రారంభించింది. దీని ప్రభావం ఉమ్మడి జిల్లాలో 4.15 లక్షల మంది కూలీలపై చూపనుంది. కేంద్రం ఉపాధి హామీకి నిధుల కేటాయింపు తగ్గింపు ప్రభావం రాష్ట్రం, జిల్లాలపైన చూపనుంది. ఇప్పటికే జాబితాలో నమోదు చేసుకున్న కూలీలకు సరిపడా పనులు దొరకడం లేదు. కేంద్రం తాజా నిర్ణయంతో మరింత మంది ఉపాధి కోల్పోనున్నారు. ఉమ్మడి జిల్లాలో 1,215 గ్రామాల్లో ఇది అమలవుతోంది. 2019లో పురపాలికల విస్తరణతో చాలా గ్రామాలు పట్టణాల్లో విలీనమయ్యాయి. ఇక్కడి వారు చాలా కాలంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. వీరి వినతులు బుట్టదాఖలయ్యాయి. వచ్చే నెలతో ఆర్థిక సంవత్సరం ముగియనుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2,531 కుటుంబాలు మాత్రమే వంద రోజులు పూర్తి చేసుకున్నాయి. దీనిలో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలోనే ఉన్నాయి. పని చేసే వారికే ఉపాధి హామీ పథకం అమలు చేస్తూ.. అక్రమాలకు తావివ్వ కూడదని కేంద్రం భావిస్తోంది. ఉమ్మడి జిల్లాలో 9.37 లక్షల మంది కూలీలుండగా వారిలో 5.21 లక్షల మంది మాత్రమే తరచూ పనులకు వెళ్తున్నారు. మిగతా 4.15 లక్షల మంది కూలీలు (ఇనాక్టివ్) పనికి రావడం లేదని గుర్తించారు. వీరిలో జాబ్కార్డులు తీసుకున్న రోజు నుంచి ఇప్పటి వరకూ ఒక్క రోజు కూడా పని చేయని వారిని పరిగణనలోకి తీసుకున్నారు.లి కరోనా విజృంభణతో ఇతర దేశాలు, నగరాలు, పట్టణాలకు ఉపాధి కోసం వలస వెళ్లిన వారు గ్రామాల బాట పట్టారు. వీరిలో ప్రైవేటు సంస్థల్లో పని చేసే వారితోపాటు చదువుకునే యువత ఉన్నారు. కూలీ కావాలని అడిగిన ప్రతి ఒక్కరికి జాబ్కార్డుతోపాటు పని కల్పించారు. 2020–21లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 40 శాతానికి పైగా కొత్త వారు చేరారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

– బాధిత కుటుంబాలను పరామర్శించిన నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): మృతుల కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటామని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. ఖిల్లా ఘనపురం మండలం, అల్లమాయ పల్లి గ్రామంలో తెలుగు భద్రు సతీమణి మన్నెమ్మ, బదుగని శేషయ్యలు ఇటీవల అకాల మరణం చెందారు. మంగళవారం నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి వారి నివాస గృహాల వద్దకు వేర్వేరుగా వెళ్లి పరామర్శించారు. అనంతరం వేరువేరుగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ను అందచేశారు. కండ్ల ముందు ఉంటూ అకాల మరణం చెందడం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరించిన గొంగడి మహేందర్ రెడ్డి

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే ఆత్మ గౌరవ సభ అక్టోబర్ 04 నా జరుగుతున్న సభ వాల్ పోస్టర్ ను డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 57ఎస్సీ ఉప కులాలు వారి హక్కుల కోసం పోరాడుతూ, తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసే ఆత్మ గౌరవ సభ విజయవంతం కావాలని, చేయాలని సూచించారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గద్దం యాదగిరి మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం, ఎంతటి ఉద్యమమైనా చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలుపుతూ, అక్టోబర్ 04 న జరిగే సభను జిల్లా నలుమూలల నుండి కులాల ప్రజలు నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గద్దం యాదగిరి, ఉపాధ్యక్షులు బందెల విష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి బెదరకొట దుర్గేశ్వర్, అధికార ప్రతినిధి దర్శనం శ్రీను, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి దర్శనం శ్రీను, దర్శనం స్వామి, దర్శనం నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా, పోచంపల్లి మండలం, జూలూరు గ్రామం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 25 వసంతాలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆశీస్సులు అందించారు. ఉన్నంత పాఠశాలకు చెందిన 1998–1999 సంవత్సర చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు చంద్రయ్య, రమేష్, విటోబా, నాగార్జున చారి, మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, జకియ, రమాదేవి, విజయ్, నిర్మల, ఉపాధ్యాయులందరినీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హేమలత, సౌజన్య, ధనలక్ష్మి, జానకి, అమృత, విజయ భార్గవి, గీత, మంజుల, రజిత, శ్యామల, భవాని, ఎం.మంజుల, లక్ష్మి, రేణుక, కల్పన, రామదాసు, శ్రీశైలం యాదవ్, సత్యనారాయణ, శ్రీనివాస్, బాల్ నరసింహ, కె.ఎస్ శ్రీశైలంచారి, మహేష్ గౌడ్, శివరాజు, రమేష్, సిహెచ్ సురేష్, చక్రపాణి, కృష్ణ, గణేష్, భాస్కర్, అన్.సురేష్, చందు, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, భాస్కర్, జి రాజు, ఉపేందర్ రెడ్డి, అనంత చారి, వెంకటాచారి, మల్లేష్, ఏ.మల్లేష్, రవి, రామచంద్ర, బాలరాజు, కృష్ణ, మహేష్, వెంకటేష్, జగన్, కుటుంబ సమేతంగా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

– వనపర్తి నియోజకవర్గ ప్రజల ప్రేమానురాగాలతో నిండు నూరేళ్లు సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ

– ప్రత్యేక పూజలు నిర్వహించిన పాతపల్లి గోవింద్



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 03(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాతపల్లి గోవిందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవింద్ మాట్లాడుతూ, తెలంగాణ వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి పనులకు నోచుకుంది గతంలో చూసుకుంటే ఆసమర్థుల పరిపాలన వల్లన వనపర్తి అభివృద్ధికి నోచుకోలేదు, నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సరాలలో వనపర్తి అనేక విధాలుగా అభివృద్ధి చేశారు. ఒకప్పుడు మన వనపర్తి నియోజకవర్గంలో ఎవరైనా డాక్టర్ చదువు చదవాలనుకుంటే బయటి దేశాలకు వేలవలసి ఉంటుండే, కానీ నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సరాలు లోపే మన నియోజకవర్గానికి మెడికల్ కాలేజీతో పాటు అనేక కాలేజీలో తీసుకువచ్చారు. మన తెలంగాణ ప్రజల తరఫున, మాన వనపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, పాతపల్లి గోవిందు తెలిపారు.

భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



రామన్నపేట, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కేవలం 5 శాతం ఐఆర్ (మధ్యంతర భృతి) ప్రకటించడం అత్యంత దారుణమని, కనీసం 15 శాతం ఐఆర్, పెండింగ్లో ఉన్న డిఏ లు ప్రకటించాలని యూఎస్పిసి నాయకులు కంచి రవికుమార్ అన్నారు. మునిపంపుల కాంప్లెక్స్ పాఠశాలలో భోజన విరామ సమయంలో పలువురు ఉపాధ్యాయులు ప్రభుత్వ నిర్ణయం పట్ల నల్ల బ్యాడ్జీలతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు సిలివేరు అనిల్ కుమార్, సోని, మట్టా రెడ్డి, శ్రీనివాస్, రాయపాటి, గీత, పిఇటి శ్రీనివాస్, విజయ్ రెడ్డి, క్రిష్ణయ్య, మరియు నాన్ టీచింగ్ సిబ్బంది అమరయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల మహా పాదయాత్ర వాల్ పోస్టర్లు విడుదల

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 03(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో వచ్చే శీతాకాలం పార్లమెంటు సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ అక్టోబర్ 7న మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర అలంపూర్ నుండి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కో కన్వీనర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అక్టోబర్ 7 న అలంపూర్ పట్టణం నుండి నవంబరు 7 హైదరాబాద్ వరకు మాదిగల విశ్వరూప మహా ప్రాదయాత్ర బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం విద్యా, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా కోసం మాదిగ, ఉపకులాల భవిష్యత్ కోసం సామాజిక న్యాయం అమలు కోసం సుదీర్ఘ పోరాటానికి ముగింపు కోసం మంద కృష్ణ మాదిగ మహా పాదయాత్ర మందకృష్ణ మాదిగ అడుగులలో అడుగు వేద్దాం. ఆశయ సాధనలో అండగా ఉందాం, ప్రతి ఒక్కరూ తరలి రావాలని, అక్టోబర్ 7 న అలంపూర్ పట్టణం మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ప్రారంభం జిల్లా నుండి వేలాదిగా తరలిరండి. ఈ కార్యక్రమంలో టైగర్ జంగయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్,

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త బకరం శ్రీనివాసులు మాదిగ, నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ ఏరమోని యాదగిరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వనపర్తి జిల్లా కో ఇన్చార్జ్ బక్కపురం, మహేష్ మాదిగ, మీసాల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కో కన్వీనర్ ములకలపల్లి పరశురాముడు, దశరథం మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలి

- ఇంటింటికి సంక్షేమ పథకాలను వివరించాలి

- పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): పట్టణంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని!సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తిరిగి వివరించాలని, ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పెలిమెలి శ్రీధర్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలో మయూరి హెూటల్లో మంగళవారం పట్టణ ముఖ్య కార్యకర్తలు, బూత్, వార్డు అధ్యక్షుల తతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, త్వరలోనే పట్టణంలోని 12వార్డులో వార్డుల సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వార్డులో ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాలను వివరించడంతో పాటు, యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన అభివృద్ధిని వివరించనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గొంగిడి సునితామహేందర్ రెడ్డి ని అధిక మెజార్టీని ఇచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శిలు పేరబోయిన సత్యనారాయణ, గడ్డం చంద్రం, శిఖ శ్రీను, దేవపూజ అశోక్, బరిగే జానీ, ఆవుల సాయి, సుదుగు శ్రీనివాస్ రెడ్డి, అంకం నర్సింహ, కాంటేకార్ పవన్, అన్నందాసు సుజాత, కళ్లెం స్వాతి, ముక్కెర్ల అండాలు, బండ రామస్వామి, సుదుగు భాస్కర్ రెడ్డి, కొన్యాల నర్సింహరెడ్డి, గ్యాదపాక క్రాంతి, ముక్కెర్ల వీరేష్, వార్డు అధ్యక్షులు చిత్తర్ల బాలయ్య, ఆకుల బాల్ నర్సింహ, కరుణాకర్, శివరాత్రి నరేష్, బండి వాసు, ముక్కెర్ల శ్రీశైలం, మాటూరి వెంకటయ్య, గుండ్లపల్లి లింగం, ఎస్.కే దావూద్, తదితరులున్నారు.

పండగల సాయన్న పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందించాలి

- 25 వేల మందితో వనపర్తిలో పండగ సాయన్న విగ్రహం ఆవిష్కరణ

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): తెలంగాణ భవన్ లో నిర్వహించిన ముదిరాజ్ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 2 కోట్లతో వనపర్తిలో మత్స్యకారుల భవన్ 5వ తేదీన శంకుస్థాపన, ముదిరాజ్ లను బీసీ ఏ లో చేర్చేందుకు నా వంతు కృషి చేస్తా, కులాలు తాత్కాలికం మానవ సంబంధాలు శాశ్వతం ఆధునికత, విద్య పెరిగిన తర్వాత సమాజంలో సమూల మార్పులు వస్తాయి అన్నారు. ఒకనాడు గ్రామాలలో రెండు గ్లాసుల పద్ధతిపై నిత్యం గొడవలు జరిగేవి సాంకేతికత పెరిగి పేపర్ గ్లాసులు వచ్చాక సమస్య పరిష్కారం పెరిగిపోయింది. మారుతున్న సమాజంలో కులాలకు అతీతంగా వృత్తులను స్వీకరిస్తున్నారు. కష్టం చేసిన బతికిన వారు గొప్పవాళ్లు, రాబోయే ఏడాదిలో మత్స్యకారులకు ఇబ్బందులు లేకుండా చెరువులు, కుంటలను పరిశుభ్రం చేయిస్తా, ఆత్మీయ సమ్మేళనానికి విశేషంగా విచ్చేసిన ముదిరాజు బిడ్డలందరికీ ధన్యవాదాలు తెలిపారు. శాసన మండలి సభ్యులు బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణకు ముందు తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితులను గుర్తు చేసుకోవాలి. పాలమూరు లేబర్ దేశమంతా పనిచేసింది. సాగునీటి రాకతో పాలమూరు పల్లెల దశమారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ముదిరాజ్ మహాసభ ఏర్పాటు చేశాం. మత్స్యకారులే ముదిరాజులు, ముదిరాజులే మత్స్యకారులు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ 2015 లోనే మత్స్యకారులకు ఉచిత చేపపిల్లలను చెరువుల్లో వదిలారు.రాష్ట్రంలో 62 వేల మంది మత్స్యకారులు వాహనాల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. ధరఖాస్తు చేసుకున్న ముదిరాజులందరికీ ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముదిరాజుల పట్టించుకున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ అని, రూ. 5 లక్షల భీమా ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, పంచాయతీరాజ్ కింద ఉన్న చెరువులు, కుంటలు మత్స్యకారులకు ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, తెలంగాణ వచ్చి, నీళ్లు వచ్చి, చాపపిల్లలు ఇచ్చినందుకే నేడు మత్స్యకారులకు ఉపాధి. చేపల పెంపకం మీద దృష్టి సారించి ముదిరాజ్ లు ఆర్థికంగా బలపడాలి. పాలమూరు ముదిరాజులకు పెద్ద చరిత్ర ఉన్నది. ఇక్కడ ఎంతో మంది ముదిరాజ్ నాయకులు రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్ ముదిరాజ్ ఉమ్మడి జిల్లా మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులు సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొలెమోని లక్ష్మయ్య, మునిసిపాలిటీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మత్స్యశాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ బాల్ రాజు, బీఆర్ఎస్ పట్టణ సమన్వయకర్త అరుణ్ ప్రకాష్, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, కంచె రవి, నందిమల్ల శ్యామ్ భువనేశ్వరి, పుట్టపాకుల మహేష్, బీఆర్ఎస్ నేతలు ఆవుల రమేష్, కాగితాల గిరి, తదితరులు పాల్గొన్నారు.

యువతే బిఆర్ఎస్ కు బలం బలగం

- మహేంద్రయువసేన మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు

రాజాపేట, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): యువతే బిఆర్ఎస్ పార్టీకి మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిళ్ళకుదురు రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పుట్టే గూడెం గ్రామ సర్పంచ్ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ మండల యువజన సమావేశాల్లో పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ తోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకుని పోయి పార్టీ అభివృద్ధి కోసం యువత సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. హరిహర బ్రహ్మాదులు అడ్డుపడిన ఆలేరులో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పుట్టగూడెం మహేంద్ర యువసేన గ్రామ శాఖ అధ్యక్షులుగా మాడావత్ సీతారాం నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్య శీను నాయక్, సెక్రటరీ జనరల్ గా భూక్య రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా మాడోతు లక్ష్మణ్ నాయక్, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా మడావత్ నగేష్, కార్యదర్శిగా మాడోత్ గణపతి నాయక్, కోశాధికారి భూక్య భంగి నాయక్, కార్యవర్గ సభ్యులుగా మూడవ భాస్కర్, మాడావత్ నరేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, మహేంద్ర యువసేన రాజపేట పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, మంచా నాయక్, ఉప సర్పంచ్ దేవుల నాయక్, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ సమావేశం

- పాల్గొన్న మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాలపై దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం వారి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న సమ్మె పై ప్రభుత్వం చర్చించి వెంటనే సమస్యలను పరిశీలించి వారి న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఆలస్యం చేయడం వలన చిన్న పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు ఇబ్బందులు కలుగుతాయని సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ఉన్నత అధికారులను కోరారు. ఈ స్థాయి

సంఘం సమావేశంలో ఉమెన్ అండ్ చిల్డ్ వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ విశాల, జడ్పీ డిప్యూటీ సీఈవో రంగారావు, డిడబ్ల్యు ఓ పద్మజ, జిల్లా సిడిపిఓ అధికారులు, వివిధ మండలాల జెడ్పీటీసీలు, స్త్రీ శిశు సంక్షేమ దుర్గాబాయి, మహిళ శిశు వికాస కేంద్రం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం

- అందజేసి నిరసన తెలిపిన చేనేత కార్మికులు

నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): చేనేత పరిశ్రమ పట్ల, కేంద్ర ప్రభుత్వ, బుద్ధి మార్చాలని, గాంధీ జయంతి సందర్భంగా, చేనేత కార్మికులు నల్లగొండ పట్టణంలో ని రామగిరి లోని, గాంధీ విగ్రహానికి దారం చిట్టేల, దండలు వేసి, అనంతరం వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా.తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ, నాడు స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ, విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ వస్త్రాలు ధరించాలని, ఆయనే స్వయంగా, రాట్నం వడకి, నూలు బట్టలు వాడాలని సందేశం ఇచ్చారని, గ్రామ స్వరాజ్యంతోనే, దేశ సౌభాగ్యం ముడి పడి ఉందని, పేదరిక నిర్మూలనా, ఆకలి లేని సమాజం, మన దేశంలో ఉండాలని, మహాత్మా గాంధీ కన్న కలలను, కల్లలు చేసి, నేటి, మోడీ ప్రభుత్వం, చేనేత పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేసి, నూలు, రంగులు, రసాయనాలపై, జీఎస్టీ పేరుతో, పన్నులు వేసి, నూలు, బట్టలపై, రాయితీలను పూర్తిగా రద్దు చేసి, చేనేత రంగాన్ని, నిర్లక్ష్యం చేయడంతో, పూటగవక, అప్పుల పాలై, చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడే, దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఆరు గజాల చీరెను అగ్గపెట్టెలో, పెట్టే విధంగా, మగ్గం పై నేయడచేయడమే కాక, గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ, లాంటి వారి ఫోటోలు బట్టలపై, మగ్గం మీద నేసి బహూకరించి, ఎన్నో అవార్డులు, మన్ననలు పొందారని అన్నారు. అంత ప్రతిభ, నైపుణ్యం, కలిగిన చేనేత కళాకారులు, కార్మికులు, మన దేశంలో ఉండగా, మన జాతీయ జెండాలను, విదేశాల నుండి తెప్పించిన ఘనత, మోడీ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. చేనేతను ప్రోచహించి, చేనేత బట్టలను వాడాలనే, నినాదాన్ని ముందుకు తెచ్చి, చేనేత పరిశ్రమ పరిరక్షణకు చర్యలు తీసుకునే విధంగా మోడీ ప్రభుత్వానికి బుద్ధి కలిగించాలని కోరుతూ, గాంధీజీ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చి, నిరసన తెలిపామని అన్నారు. ఈ కార్యక్రమంలో, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు మిర్యాల యాదగిరి తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, వృత్తి సంఘాల నియోజకవర్గ కన్వీనర్ కొండ ఎంకన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి శ్రీరంగం, రాపోలు వెంకన్న, వాలుగొండ మధు, గంజి బిక్ష్మయ్య నేత, తదితరులు పాల్గొన్నారు.

5 న ఛలో డైరెక్టరేట్

- జిల్లా నేత జయప్రకాశ్ పిలుపు

రాజోలి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): 142 జిఓ రద్దు పోరాట రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 5న గురువారం ఛలో డైరెక్టరేట్ కార్యక్రమం ను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి)జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ తెలిపారు. గద్వాల్ జిల్లా లోని ఆయా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లలో, అలాగే ఏరియా ఆస్పత్రిలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో, లెప్రసి, టిబి, యునాని, ఆయుష్, హెూమియోపతి, అల్లోపతి తదితర విభాగాలలో పనిచేస్తున్న అన్నీ క్యాడర్ ల ఉద్యోగులు రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ కలిసి తప్పకుండా హైదరాబాద్ లోని కోఠి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ క్యాంపస్ కు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ పిలుపునిచ్చారు.

చేనేత సహకార సంఘాల్లో పేరుకుపోయిన వస్త్రాలను కొనుగోలు చేసి, కార్మికులకు పని కల్పించాలి

- చేనేత జౌళి శాఖ కమిషనర్ కు వినతి

- గంజి మురళీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): చేనేత సహకార సంఘాల్లో కార్మికుల దగ్గర పేరుకుపోయిన కోట్లాది రూపాయల వస్త్రాల నిలువలన్నింటినీ అన్నింటిని పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం చేనేత జౌళి శాఖ కమిషనర్ డాక్టర్ అలుగు వర్షిని నీ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత చేనేత ఎంతో ప్రాధాన్యత కలిగిన రంగమని అన్నారు. చేనేత సహకార సంఘాల్లో కార్మికుల దగ్గర కోట్లాది రూపాయల విలువ గల వస్త్రాలు సరైన మార్కెట్ లేక అమ్మకాలు లేక నిలువలు పేరుకుపోయి ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి నిలువలను ప్రభుత్వం కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం చేనేత బంధు ప్రకటించి ప్రతి కార్మికుడికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని జియో టాక్ వేసిన ప్రతి మగ్గానికి అనుబంధ వృత్తులకు సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి టెస్కో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత ముడి సరుకులపై కేంద్ర ప్రభుత్వ విధించిన జీఎస్టీ రద్దు చేయాలని నేతన్న భీమా స్కీం లో వయోపరిమితి సడలించాలని ప్రభుత్వ సిబ్బందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చేనేత వస్త్రాలను ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి చేనేత కార్మికుడికి 120 గజాల స్థలం ఇచ్చి వర్క్ షెడ్డు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, రెండు వందల యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని కోరారు. చేనేత కార్మికుల సహకార సంఘాల రుణాలన్నింటిని ప్రభుత్వం మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, గట్టుపల్ గ్రామ సర్పంచ్ ఇడిం శ్రీశైలం, గట్టుప్పల చేనేత సహకార సంఘం అధ్యక్షులు అంజనేయులు, నర్సింగ్ పట్ల సహకార సంఘం అధ్యక్షులు జిల్లా నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

- ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (తీన్మార్ న్యూస్): అబ్దుల్లాపూర్ మెట్ మండలం, లష్కర్ గూడ గ్రామంలోని కనకదుర్గా నగర్ కాలనీ నుండి 60మంది నాయకులు, కార్యకర్తలు, మహిళలు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో సీక సాయి గౌడ్, సర్పంచ్ పారిజాత శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నాయకుకు బాల్రాజు, చక్రపాణి,

చిరుమాముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాజపేట పట్టణం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో రాజపేట పట్టణానికి చెందిన యువత మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని కోరుతూ, అతను చేసిన సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిండి కూర మహేష్, గుర్రం రూపేష్, మారోజు వెంకటేష్, గౌటే సాయిబి, ఎండి అసాద్, సాయికిరణ్, అమరేందర్,

స్వామి పవన్ కుమార్, వేణు అభిషేక్, రాజేష్ రాజు, ఈశ్వర్, కార్తీక్ , అభిలాష్, తదితరులు ఉన్నారు.

ఆశిస్ మిస్రాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

- వెంటనే శిక్షించాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకుల డిమాండ్

నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): ఉత్తర ప్రదేశ్ లోని లక్కీమ్ పూర్ కేరి లో రైతులు, విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హోం సహాయ మంత్రి ఆశిస్ మిశ్రా కుమారుని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, కేంద్ర హోం సహాయ మంత్రిని పదవి నుండి వెంటనే తొలగించాలని, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రం డిమాండ్ చేశారు. రైతుల మరణానికి కారణమైన ఆశీస్ మిస్రా కుమారుని వెంటనే శిక్షించాలని కోరుతూ ఆల్ ఇండియా రైతు సంఘాల, కిసాన్ మోర్చా సంయుక్త కమిటీల పిలుపుమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద రైతు సంఘం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రదర్శనగా వెళుతున్న రైతులపై వాహనాలతో తొక్కించి కిరాతకంగా హత్య చేసిన ఆశిన్ మిశ్రా కుమారుని కఠినంగా శిక్షించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి మూడు సంవత్సరాలు కావస్తున్న నేరస్తులను శిక్షించలేదని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కావాలని వాహనాన్ని రైతుల పైకి తీసుకువెళ్లి వారి మరణానికి కారకులైన ఆశీస్ మిశ్రా ను కుమారుని వెంటనే శిక్షించాలని, నేరస్తులను వెనకేసుకొస్తున్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను, పంటల మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రుణ విముక్తి చట్టం చేయాలని,లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, 57 సంవత్సరాలు నిండిన అందరికీ నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, సామాజిక సేవల కోసం ప్రైవేటీకరణను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న రుణమాఫీ పూర్తి స్థాయిలో త్వరితగతిన చేయాలని కోరారు. కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు ఇవ్వాలని వారికి బ్యాంకు లోన్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని 24 గంటల విద్యుత్తు సరఫరా నికరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘం నాయకులు సయ్యద్ హాశం,ఎండి సలీమ్, కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సత్తయ్య, మహిళా సంఘం నాయకురాలు తుమ్మల పద్మ, వృత్తి సంఘం నాయకులు గంజి మురళి, పుచ్చకాయల నర్సిరెడ్డి, నలపరాజు సైదులు, రాములు, వినోద్ రెడ్డి, సిపిఐ నాయకులు శ్రవణ్ కుమార్, పబ్బు వీరస్వామి, ఆంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ

ఆలేరు, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బిర్ల ఫౌండేషన్ చైర్మన్ బిర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ద్వారకా నగర్ శివాలయం వీధిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎంఏ ఎజాజు వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షురాలు పాము అనిత, కౌన్సిలర్ సమంతా రెడ్డి, నాయకులు బీజాని భాస్కర్, ఎగిడి మల్లయ్య, కల్వకుంట్ల లోకేష్, మధు, వెంకటేష్, కృష్ణ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా మేడి ప్రియదర్శిని ఖరారు

- 20 నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటించిన అర్ ఎస్ ప్రవీణ్ కుమార్

- హైదరాబాద్ లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం

- గెలుపు గుర్రాల పేర్లే మొదటి లిస్ట్

నకిరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): బీఎస్పీ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేడి ప్రియదర్శిని ను డాక్టర్ అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ హైదరాబాద్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 20 నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులను మొదటి లిస్ట్ విడుదల చేశారు. మొదటి లిస్ట్ లో గెలుగు గుర్రాలకే టికెట్ లు ఇచ్చి యుద్ధానికి సిద్ధం చేశానని, మీరు గెలిచి రండి అని అన్నారు. ఎంతో కాలంగా పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ, నకిరేకల్ నియోజకవర్గం లోని ప్రతి మండలంలో గ్రామ శాఖ కమిటీ లతో సహా పూర్తి చేసుకుని, గ్రామ గ్రామాన విస్తృతంగా పర్యటించి బహుజన రాజ్యాధికార స్థాపన కోసం ఎంతో కృషి చేస్తున్న వ్యక్తి ప్రియదర్శిని అని అన్నారు. అనంతరం మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మొదటి లిస్ట్ లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరు ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, నేను నియోజకవర్గం లో గ్రామ గ్రామాన పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కార దిశగా అడుగులు వేస్తూ ఎన్నో కార్యక్రమలు చేపట్టి ఏది ఏమైనా సరే ఈ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తానని తెలిపారు.

మభ్య పెట్టే ప్రకటనలు మాని డిమాండ్ల ఉత్తర్వులు జారీ చేయాలి

- జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న

రాజపేట, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలేగాని మభ్యపెట్టే మాటలు మానుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న హితవు పలికారు. మంగళవారం రాజాపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం 23వ, రోజు సమ్మెను కొనసాగించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ సమ్మెలో ప్రభుత్వం అంగన్వాడీలకి ఎటువంటి హామీలను ఇవ్వట్లేదని కచ్చితంగా ఉత్తర్వులతో కూడినటువంటి జీవోలు వస్తేనే సరియైనటువంటి న్యాయం జరుగుతుందని జిల్లా అధ్యక్షురాలు తెలిపారు. 4వ,తేదీన చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి చేయడానికి ఎలాంటి విపత్తులు ఎదురైనా వాటిని తట్టుకొని అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. డిమాండ్స్ అన్ని నెరవేరేవరకు సమ్మెను కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ , హెల్పర్స్ పాల్గొన్నారు.

104 ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సిఐటియు డిమాండ్

నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): వైద్య ఆరోగ్యశాఖలో 104 కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 2008లో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా ఎంపికై సేవలందిస్తున్న వీరిని వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ట్రెజరీ ద్వారా నెలనెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరిగే వరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అక్టోబర్ 3 నుండి 6 వరకు రిలే నిరాహార దీక్షలు అనంతరం ఏడున చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తదుపరి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, 104 కాంట్రాక్టు ఉద్యోగులు శ్రావణ్ కుమార్, మజీద్ అలీ, శివ చరణ్, స్వప్న, వెంకటయ్య, సునీత, కళ్యాణి, లావణ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై సిడి ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే పైళ్ల

భువనగిరి శాసనసభ్యులు
గౌ॥ శేఖర్ రెడ్డి గారి
ర్యాకల సంతోష శ్రీనివాస

భువనగిరి టౌన్, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలోని స్థానిక ఏకే ప్యాలెస్ లో మంగళవారం రోజున భువనగిరి శాసనసభ్యులు నియోజకవర్గం వ్యాప్తంగా చేసిన అభివృద్ధిపై బిఆర్ఎస్ తాజ్మార్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ రూపొందించిన సిడిని స్థానిక శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, బిఆర్ఎస్ తాజ్పార్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్, తాజ్పార్ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ

- మానవత దృక్పథంతో దాతలు

- వృద్ధులకు ఆసరాగా తోడుగా ఉండే చేతి కర్ర

BEST SEVA SOCIETY

BEST SEVA SOCIETY

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కాఈశ్వరయ్య తన పుట్టిన స్వస్థలం పై ఉన్న మమకారంతో కక్కిరేణి గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా పలు రకాలుగా సేవలు చేస్తూ, తాను గ్రామంలో పర్యటించినప్పుడు వృద్ధులు (చిత్ర విచిత్రమైన కర్రలు)చెట్టు కొమ్మలాంటివి, పొయిల కట్టెలాంటివి, వంకర తిరిగినవి ఇలా రకరకాల కర్రలు పట్టుకోని తిరగడం గమనించి, గ్రామంలోని వృద్ధులందరికి మంచి కర్రలు ఇవ్వాలనే ఆలోచన తట్టినది. వృద్ధాప్యం లో ఉన్న ప్రతి ఒక్కరికి కర్ర ఒక స్నేహితుడిగా, ఒక సహచరుడిగా, సహాయం చేస్తుంది. కర్ర పట్టుకుంటే వారిలో మనోధైర్యం పెరిగి తానంతట తానే ఒంటరిగా ధైర్యంగా నడవగలననే బరోసా పెరిగి రాత్రనక పగలనక, రాయి రప్పల లో ఒంటరిగా నడువగలడనే ఉద్దేశంతో బెస్ట్ సేవా సొసైటీ సభ్యులు లకుమారపు శ్రీనివాస్, సునీత సహకారంతో నేడు గ్రామంలో కర్రలు పంపిణి చేశారు. బలమైన కర్ర చేతిలో ఉంటే తానో బలవంతుడనని గుండె నిబ్బరంతో నిశ్చింతగా జీవనం చేయగలడు, వయోబారం పెరిగి, అనుబంధాలు దూరమైన, అవయవాలు పట్టు తప్పినా మనకు చేతి కర్రే ఆసరగా తోడుగా ఉంటు వయోవృద్ధులకు రక్షణ కల్పించే చేతి కర్రలు పంపిణీ చేయడం సంతోషదాయకమని బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు అన్నారు. ఇలాగే అన్ని రకాల ప్రజల సౌకర్యార్థం కోసం దాతలు ముందుకు వచ్చిపలు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్నేబోయిన యాదయ్య, జగన్, పాండు, ఈదులకంటి శివకుమార్, గుండాల మల్లేష్, వేముల చంద్రయ్య, వృద్ధులు నరసింహ, చెన్నయ్య, సత్తయ్య, లింగయ్య, అంజమ్మ, యాదమ్మ, రాములమ్మ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ నూతన కమిటీ అధ్యక్షులుగా బబ్బురి శంకర్ గౌడ్

భువనగిరి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): మండలంలోని వడాయిగూడెం గ్రామంలో శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ బతుకమ్మ బండ శివాలయం దగ్గర ఈరోజు కమిటీ సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా గొట్టేటి యాదగిరి యాదవ్, అధ్యక్షులుగా బబ్బురి శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చుక్కల శంకర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా శెట్టి అశోక్ యాదవ్, గోడిసెల అమరేందర్ గౌడ్, కార్యదర్శిగా కోట మహేందర్, కోశాధికారిగా నోముల శ్రీశైలం, సహాయకోశాధికారి శెట్టి వంశీ, భజన మండలి కన్వీనర్ గా బండారి స్వామి, వంశరాజ్ ప్రచార కార్యదర్శిగా తోటకూరి వెంకటేష్, సహాయ ప్రచార కార్యదర్శిగా నీల భరత్, ముఖ్య సలహాదారులుగా కోట పెద్ద స్వామి, నీల ఆంజనేయులు, పబ్బాల ఇస్తారి, శెట్టి స్వామి, ముద్దసాని రాజు, కోట ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా గొట్టేటి తిరుపతి, కలకుంట్ల రాజు, ఏషబోయిన శ్రీశైలం, శెట్టి మధు, చుక్కల వెంకటేష్, కోట ఎల్లాస్వామి, లక్కీ డ్రా ఇంచార్జిలుగా సుక్కల శ్రీశైలం, మాటూరి ఉపేందర్, శెట్టి పవన్, సుక్కల సురేష్, మాటూరి రాజు లను ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు నీల ఓంప్రకాష్ గౌడ్ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ నా నియామకానికి మద్దతు తెలిపిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని,

ఈ నవరాత్రి ఉత్సవాలలో గ్రామ ప్రజలు భక్తులు కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నీల పోశెట్టి గౌడ్, కోట పెద్ద స్వామి, కమిటీ సభ్యులు కోట వెంకయ్య, కోట కిష్టయ్య పెద్ద వంశరాజ్, పబ్బాల లక్ష్మయ్య, శెట్టి శంకర్, ఏరబోయిన మల్లేష్, శెట్టి స్వామి, శెట్టి శ్రీకాంత్, రెడ్డబోయిన మల్లేష్, రంజిత్, గొట్టేటి వెంకటేష్, చుక్కల మల్లేష్, గుండు జనార్ధన్, శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట లో బిజెపి విస్తృత స్థాయి సమావేశం

SHOT ON POCO X3

రాజాపేట, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): భారతీయ జనత పార్టీ రాజాపేట మండల విస్తృత స్థాయి సమావేశం మండల ఉపాధ్యక్షులు గుజ్జ రామచేంద్రం అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం చేస్తూ శక్తి కేంద్రం ఇంచార్జిలు బూత్ అధ్యక్షులు సమావేశంలో పాల్గొన్నారు. బూర్గు పల్లి శక్తి కేంద్రం ఇంచార్జి బర్మ శ్రీశైలం సమక్షంలో సుంకరి నరేష్, ఇప్పల రాజు జెరరిపోతుల శేఖర్, సుంకరి శివకుమార్, భూపతి రాజు, భూపాతి విజయ్ కుమార్, సుంకరి శామ్,సుంకరి మహేష్, ఇప్పల మహేష్, నారెడ్డ్ మల్లారెడ్డి, శ్రీను, శ్రీధర్,మల్లయ్య, సన్నీ, చింటూ నవీన్, ఉపేందర్ 40 మందితో పార్టీలో చేరారు. పార్టీ అధికారమే లక్షంగా పనిచేస్తానని చెప్తు కేద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, ఎంపీటీసీ దాచాపల్లి రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, బిళ్ళకుదురు బాలయ్య, శ్రీను నాయక్, టౌన్ అధ్యక్షులు ఎర్రగొకుల వినోద్,రాజు, బూర్గు శేఖర్ రెడ్డి, మేకల రమేష్, శివరములు, పాపిరెడ్డి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల హాజరు ఇక ఆన్‌లైన్‌లో

నల్లగొండ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జవాబుదారీతనం, పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం నూతన విధానాలకు శ్రీకారం చుట్టింది. ఉపాధి హామీ పథకంలో అక్రమాలను నిరోధించేందుకు సంస్కరణలు చేపట్టింది. ఈ పథకంపై సామాజిక తనిఖీల్లో పలు అవినీతి, అక్రమాలు వెలుగు చూస్తు న్న నేపథ్యంలో వా టికి అడ్డుకట్ట వేసేందుకు నిర్ణయించింది. అందులో భాగంగా ఇకపై ఉపాధి కూలీల హాజరును ఆన్‌లైన్ ద్వారా తీసుకునేందుకు ఏర్పాట్లు పూర్తిచేసింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వలసల ను నివారించి కూలీలకు ఉపాధి కల్పించాలనే ప్రధాన ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకానికి ఏటా బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోంది. అయితే అధికారుల నిర్లక్ష్యం, క్షేత్రస్థాయి సిబ్బంది కారణంగా నిధులు పక్కదారిపట్టి గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరడం లేదు. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా చూడడంతో పాటు అవి కూలీలకు పూర్తిస్థాయిలో చెందాలనే ఉద్దేశంతో పథకం అమలులో పలు సంస్కరణలు తెచ్చింది. కేటాయించిన ప్రతీ పైసా అభివృద్ధి పనుల నిర్వహణ, కూలీల సంక్షేమానికి ఉపయోగపడాలనేది కేంద్ర ప్రభుత్వం ఆలోచన. ప్రస్తుతం అధికారులు ఉపాధి హామీ పనుల ప్రాంతానికి వెళ్లి మస్టర్ల విధానంలో కూలీల హాజరు నమోదు చేస్తున్నారు. ఇకపై కూలీల హాజరు వివరాలను మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. దీనికి లైవ్ లొకేషన్‌ను వినియోగించనున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా యాప్‌లో హాజరు నమోదును చేపట్టారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతిరోజు రెండు సార్లు కూలీల హాజరు

నమోదు చేస్తారు. ఉదయం 9గంటల నుంచి 11గంటల మధ్య ఒకసారి, సాయంత్రం 4గంటల తర్వాత మరోసారి నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో కూలీల హాజరును నమోదు చేస్తారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో 20 మందికి పైగా కూలీలు ఉంటే వారు పనిచేస్తున్న ఫొటో తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ చేపట్టడం వల్ల ఎలాంటి అక్రమాలకు తావు ఉండదని కేంద్ర ప్రభుత్వం భావిస్తుండగా, ఈ విధానం అమలుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధి హామీ పథకం లో పూర్తిస్థాయిలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభు త్వం చర్యలు తీసుకుంటోంది. వందల కోట్ల రూపాయలతో జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో అక్రమాలను నిలువరించేందుకు ప్రభుత్వం ఏటా సరికొత్త విధానాలను తీసుకొస్తోంది.

అక్రమ మద్యం పట్టివేత

జోహార్ నగర్ అక్టోబర్ 3 (తీన్మార్ ప్రతినిధి) అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు ఆయన సంఘటన జోహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సిపిఐ కాలనీ, గిరి ప్రసాద్ నగర్, కెసిఆర్‌నగర్, బిజెఆర్ నగర్, సాయిరాం నగర్ గల ప్రాంతాలలో గాంధీ జయంతి రోజున అక్రమంగా మద్యం ను నిలువ ఉంచి అమ్ము తున్నారని విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుసుకున్న పోలీసులు దాడులు చేసి మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు సుమారు 90000 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు, బుడిగి అశోక్, మింగి భారతి,గజ బింకర్ శ్రీనివాస్, జహంగీర్ ఎక్సైజ్ చట్టం ప్రకారం మద్యం క్రమంగా అమ్మిన వ్యక్తులపై కేసులు నమోదు చేశారు, పోలీసులు మిగతా విషయాల మీద కూడా దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తు

– సమాచారం కోరిన బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 03 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆర్టీఐ ద్వారా బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి సమాచారం కోరారు. ఈ సందర్భంగా పోరెడ్డి అర్జున్ రెడ్డి మాట్లాడుతూ తాను కోరిన సమాచారము వల్లన ధాధాపు 6 వేల మందీ ఉపాధ్యాయుల పదోన్నతి బధిలీల పక్రియలలో మేలు కలిగే అవకాశం ఉంధని అన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ అవసరం లేదా..?

విశాఖ బ్యూరో : విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో రూ.150 కోట్లతో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఆధునీకరణ పనుల పేరుతో వేలాడే జెట్టీలను నిర్మించి ప్రమాదాలుగనక చోటుచేసుకుంటే ఆ వంకతో అక్కడ నుంచి శాశ్వతంగా మత్స్యకారులను తరలించే ఆలోచన దీని వెనుక ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫింగర్ జెట్టీలు నిర్మించాలని మత్స్యకారులు కోరుతుండగా ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణానికి డిపిఆర్ సిద్ధమైంది. దీనిపై మత్స్యకారుల అభిప్రాయాలు తీసుకోకుండానే కేంద్ర, రాష్ర ప్రభుత్వాలు ముందుకు వెళ్లాలని చూస్తున్నాయి. దీనివల్ల తమకు ఉపయోగం ఉండదని మత్స్యకారులు చెప్తున్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 11జెట్టీలు ఉన్నాయి. ఇవి మత్స్యకారులకు ఎంతోగానే ఉపయోగపడుతున్నాయి. పెరిగిన అవసరాల దృష్ట్యా ఇవి చాలడం లేదు. దీంతో, కొత్త జెట్టీల నిర్మాణం తెరపైకి వచ్చింది. అప్పట్లో రూ.40 కోట్లతో డిపిఆర్ తయారైంది.గత టిడిపి ప్రభుత్వం రూ.23 కోట్లకు పాలనా ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్రం ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒత్తిడి చేయకపోవడంతో ఆచరణ రూపం దాల్చలేదు. కేంద్రంలో అధికారంలోన్న బిజెపి ప్రభుత్వం జెట్టీల విషయంలో తన విధానాన్ని మార్చుకుంది. ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణంపై వైపు మొగ్గు చూపుతోంది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక 2019లో వీటిపై మళ్లీ చర్చ మొదలైంది. అప్పటి కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి గిరిధర్ సింగ్ విశాఖ హార్బర్‌కు విచ్చేసి రూ.100 కోట్లతో ప్రణాళికలు తయారు చేసి వెళ్లిపోయారు. కానీ, ఒక్క రూపాయి విడుదల కాలేదు. ఈలోగా 2022లో ఈ డిపిఆర్ రూ.150 కోట్లకు ఎగబాకింది. విశాఖ ఫిషింగ్ హార్బర్ పక్కనే ప్రయివేట్ విసిటిపిఎల్ విస్తరణ బెర్తు ఏర్పాటు కావడంతో ప్రయివేట్ వ్యాపారుల లాభార్జనే ధ్యేయంగా ఫింగర్ జెట్టీకి కాకుండా ఫ్లోటింగ్ జెట్టీ దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారు. 20 ఏళ్లుగా ఒక్క వెసెల్‌ను కూడా తీయడానికి కృషి చేయలేదు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 700

వరకూ మెకనైజ్డ్ (ఆధునిక బోట్లు), మరో మూడు వేల వరకూ చిన్నచిన్న బోట్లూ ఉన్నాయి. మొత్తంగా 15 వేల మంది మత్స్యకా రులు ఈ హార్బర్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. డ్రైయింగ్ ప్లాట్‌ఫారాలు, కోల్డ్ స్టోరేజీ, శానిటేషన్ అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారు. 200 బోట్ల కోసం మాత్రమే గతంలో 11 జెట్టీలను నిర్మించారు. ఓ వైపు బోట్లు సంఖ్య పెరుగుతున్నా జెట్టీల సంఖ్య పెరగలేదు. మరోవైపు ఉన్న జెట్టీల్లో కొన్నింటిపై కోస్ట్‌గార్డ్‌ల పెత్తనం ఉండడంతో మత్స్యకారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో బోట్ల నిలుపుదలకు ఫిషింగ్ హార్బర్‌లో స్థలాభావం పెద్ద సమస్యగా మారింది. మత్స్యసంపదను సముద్రం నుంచి వేగంగా తెచ్చుకుని అమ్ముకోవడం, రవాణాకు అనువుగా ఉండేలా ఆధునీకరణ జరగాలని, కొత్తగా ఫింగర్ జట్టీలు నిర్మించాలని మత్స్యకారులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఫ్లోటింగ్ జెట్టీలతో సమస్యలు తలెత్తనున్నాయని, దీనిపైకి 30 మంది మత్స్యకారులు వెళితే జెట్టీ మునిగిపోవడం ఖాయమని మత్స్యకార సంఘం నాయకులు చంద్రశేఖర్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఫింగర్ జట్టీపైకి వందమంది వెళ్లినా ఏమీకాదని పేర్కొన్నారు. బోట్ల యజమానులతో సమావేశం నిర్వహించి ఫ్లోటింగ్ హార్బర్ జెట్టీపై అభిప్రాయం తీసుకోలేదని ఆయన అంటున్నారు.

నేడే విద్యుత్ ఉద్యోగుల నిరసన

భువనగిరి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): నేడు విద్యుత్ ఉద్యోగులు నిరసనగా చలో మీ మింట్ కాంపౌండ్ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు పిలుపునిచ్చారు. ప్రమోషన్లో రిజర్వేషన్ గత రెండు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని, మెరిట్ కం సీనియార్టీ అని చెప్పుకుంటూ రిజర్వేషన్ తుంగలో తొక్కి వేయాలని చూస్తున్నారని, అందు గురించి మింట్ కాంపౌండ్ లో చేయ తలపెట్టిన ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనివిద్యుత్ శాఖలో ఆర్టిజన్ల నుండి మొదలు పెట్టుకుంటే సిజిఎం వరకు ఇట్టి నిరసన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎమ్మార్ రవీందర్, జిల్లా కార్యదర్శి బొట్ల రాజేశ్వర్, డివిజన్ అధ్యక్షులు సిలువేరు జైపాల్, డివిజన్ కార్యదర్శి దొడ్డి యాదగిరి, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లల పోత

తుర్కపల్లి, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): మండలంలోని వాసాలమర్రి గ్రామంలోని చెరువులో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు గొంగిడి సునితా మహెందర్ రెడ్డి మత్స్య శాఖా నుండి పంపిణీ చేసిన చేప పిల్లలను వాసాలమర్రి ఎంపీటీసీ పోరం అధ్యక్షులు పలుగుల నవీన్ కుమార్ చెరువు లో చాప పిల్లలు వదిలారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ పలుగుల మదు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కనక నాగరాజు, శ్రీపతి మల్లేశ్, ఆకుల రాజు, ముదిరాజ్ సంఘాలా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గోదారి తీరమంతా అసౌకర్యాలే....

మంచిర్యాల:శివరాత్రి రోజున గోదావరి స్నానం చేస్తే మంచిదని భక్తుల విశ్వాసం. జిల్లా కేంద్రంలో జన్నారం నుంచి మొదలుకొని కోటపల్లి వరకు గోదావరి తీరం ఆనుకొని ఉంది. మంచిర్యాలతోపాటు కుమురంభీం, మహారాష్ట్రలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులంతా పెద్దఎత్తున పండగ పర్వదినాన గోదావరి స్నానం ఆచరించడానికి తరలివస్తుంటారు. భక్తుల రాకకు తగిన ఏర్పాట్లు చేయడంలో జిల్లాలోని పలు గోదావరి ప్రాంత అధికార యంత్రాంగం సంసిద్ధం కాలేదు. నది తీరం వెంట పారిశుద్ధ్య ఏర్పాట్లు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు తప్పేలా లేవు. మంచిర్యాల గోదావరి తీరాన భక్తుల కోసం ఎలాంటి ఏర్పాట్లు కానరావట్లేదు. గోదావరి ప్రాంతమంతా అపరిశుభ్రంగా ఉంది. స్నానం చేయాలంటే బురదమయమైన నీటిలో మునగాల్సిందే. జల్లుస్నాన పరికరాలు సైతం సరిగా పనిచేయట్లేదు. మహిళలు వస్త్రాలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయలేదు. సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా నిర్మించిన తాత్కలిక మరుగుదొడ్లు పనిచేయడం లేదు. హాజీపూర్ మండలం ముల్కల్ల గోదావరి తీరంలో పుణ్యస్నానాలకు అనుమతి నిరాకరిస్తున్నట్లు మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ తీరం వద్ద నీటి లోతు ఎక్కువగా ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని.. శివరాత్రి సందర్భంగా భక్తులు ఇక్కడకు రావద్దని ఆయన సూచించారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. చెన్నూరు పట్టణ సమీపంలోని పంచక్రోశ ఉత్తరవాహిని గోదావరి తీరం వద్ద ఎలాంటి ఏర్పాట్లు లేవు. పట్టణం నుంచి నదితీరం మూడు కిలోమీటర్ల దూరం ఉంటుంది. నది ఒడ్డు నుంచి కాలినడకన మరో కిలోమీటరు నడిస్తే పుణ్యస్నానాలకు నీళ్లు అందు బాటులో ఉంటాయి. ఒడ్డు నుంచి తీరం వరకు భక్తులు నడిచేందుకు, వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక రహదారి మార్గం నిర్మించాల్సి ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. దండేపల్లి మండలం గూడెం గోదావరి నదికి భక్తులు పోటెత్తనున్నారు. అధిక వర్షాలతో వచ్చిన వరదలతో పుష్కర ఘాటులు కొట్టుకుపోయాయి. స్నానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ఘాట్లు లేకపోవడంతో నదిలో నీళ్ల లోతు తెలియక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భక్తులు వాపోతున్నారు. కనీసం నది వద్ద లోతు హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయలేదు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించడం లేదు. మహిళలు, యువతులు దుస్తులు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. లక్సెట్టిపేట గోదావరి తీరంలో ఎల్లంపల్లి జలాశయం నిల్వ నీటి కారణంగా మూడు కాలాలు నీరు నిలిచి ఉంటుంది. ఇక్కడ ఎలాంటి రక్షణ కంచెను నిర్మించలేదు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి ఇక్కడ రక్షణ కంచె ఏర్పాటు చేయాలి.

వాయు కాలుష్యమే కారణం

ప్రపంచ మరణాలపై నిపుణుల నివేదిక

ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

పసిపిల్లల పరిస్థితి మరింత దయనీయం

పాట్నా : దేశంలోని పలు ప్రాంతాలలో వీస్తున్న వడగాలుల కారణంగా వాయు కాలుష్యం పెరుగుతోంది. ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖాట్మండుకు చెందిన నిపుణుల బృందం నిర్వహించిన అధ్య యనం ప్రకారం ప్రపంచంలోని మరణాలకు కోవిడ్ కంటే వాయు కాలుష్యమే ఎక్కువ కారణమవుతోంది. భారత్‌లోనే కాకుండా పలు దేశాలలో కూడా ఇదే పరిస్థితి కన్పిస్తోంది. బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్‌తో పాటు దేశంలోని కొన్ని ప్రాంతాలలో వీస్తున్న వడగాలులు...దాని ద్వారా పెరుగుతున్న వాయు కాలుష్యం నిరుపేదలు, కార్మికులకు ప్రాణసంకటంగా మారుతోంది. ముఖ్యంగా నెలలు నిండని పసిపిల్లలు శ్వాసకోశ సమస్యలతో విలవిల్లాడుతున్నారు. వీటితో పాటు గుండె జబ్బులు, ఇతర అనారోగ్యాలతో దినదినగండంగా కాలం గడుపుతున్నారు. ముఖ్యంగా నిరుపేదలే ఎక్కువగా వీటి బారిన పడుతున్నారని నిపుణుల అధ్యయన నివేదిక తెలిపింది. 'ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకూ కోవిడ్‌తో మరణించిన వారి కంటే వాయు కాలుష్యంతో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యే ఎక్కువగా ఉంది' అని వాయు నాణ్యతా నిపుణుడు డాక్టర్ భూపేష్ అధికారి చెప్పారు. అయినప్పటికీ వాయు కాలుష్యం విషయంలో మనమేమీ చేయలేకపోతున్నామని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన గాలి నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. 'మన ప్రాంతంలో వాయు కాలుష్యానికి కారణమేమిటో, దానిని ఎలా నివారించాలో

మనకు తెలుసు. స్వచ్ఛమైన గాలి కోసం మనం ప్రభుత్వంతో, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయాల్సి ఉంది' అని భూపేష్ వివరించారు. అడవులలో ఏర్పడుతున్న అగ్ని ప్రమాదాలు వాయు కాలుష్యానికి కారణమవుతున్నాయని నివేదిక తెలిపింది. వాతావరణ మార్పులు, నివాస ప్రాంతాలలో వ్యర్థ పదార్థాలను తగలబెట్టడం కూడా కాలుష్య కారకాలు అవుతున్నాయి. ఈ కాలుష్యం జీవవైవిధ్యం పైన ప్రతికూల ప్రభావం చూపుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మంచు పర్వతాలు ఆందోళన కలిగించే స్థాయిలో కరిగిపోతున్నాయి. గ్లోబల్ వార్మింగ్ రెండు డిగ్రీలు పెరిగితే యాభై శాతం మంచు పర్వతాలు కనుమ రుగవుతాయి. ఫలితంగా నదీ ప్రవాహాలపై ప్రభావం పడుతుంది. స్వచ్ఛమైన నీటికి సంబంధించిన జీవవైవిధ్యం, వ్యవసాయం, తాగునీరు, ఇతర మానవ అవసరాల విషయంలో కూడా తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటాయి. వాయు నాణ్యత పడిపోవడంపై నిపుణుల నివేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది.

ఏరో ఇండియాలో మళ్లీ ప్రత్యక్షమైన హనుమంతుడి లోగో

బెంగళూరు: ఏరో ఇండియా 2023 చివరి రోజైన శుక్రవారంనాడు హిందుస్థాన్ లీడ్ ఇన్ ఫైటర్ ట్రైనర్ -42 విమానంపై లార్డ్ హనుమాన్ లోగో తిరిగి ప్రత్యక్షమైంది. బెంగళూరు ఏరో షోలో మొదటి రోజు హను మంతుడి లోగోను ప్రదర్శించిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఆ తర్వాత తొలగించడం చర్చకు కూడా దారితీసింది. ఈ క్రమంలోనే చివరిరోజు మరోసారి హనుమంతుడి లోగోతో ఉన్న హెచ్‌ఎల్‌ఎఫ్‌టీ–42ను హెచ్ఏఎల్ ఏరోనాటిక్ లిమిటెడ్ ఇండోర్ పెవిలియన్ వద్ద ప్రదర్శనకు ఉంచారు. ఈనెల 13వ తేదీన ఏరో ఇండియా ప్రదర్శనలో హెచ్‌ఎల్‌ఎఫ్‌టీ–42 విమానంపై ఉన్న హనుమాన్ లోగో పలువురిని ఆకర్షించింది. అయితే కాంక్లేవ్ రెండవ రోజే ఆ లోగో మాయమైంది. దీనిపై హెచ్ఏఎల్ వివరణ కూడా ఇచ్చింది. తొలుత విమానంపై హనుమాన్ లోగో కింద వ్యూహాత్మకంగా ఒక స్లోగన్‌ను హెచ్ఏఎల్



ఏర్పాటు చేసింది. "ది స్టార్మ్ ఈజ్ కమింగ్" అంటూ క్యాప్షన్ పెట్టింది. హెచ్‌ఎల్‌ఎఫ్‌టీ–42 ఎంత శక్తివంతమైన విమానమో చెప్పేందుకే హనుమాన్ లోగోను ఏర్పాటు చేశామని, అయితే అంతర్గత చర్చల అనంతరం దానిని తొలగించాలని తాము నిర్ణయించామని హెచ్ఏఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డీకే సింగ్ వివరణ ఇచ్చారు.

పత్తి దిగుబడి.. దిగదుడుపే..

ఆదిలాబాద్:అత్యధికంగా పత్తి 11లక్షల ఎకరాల్లో,తర్వాత వరి, సోయా, కందుల సాగు ఉంటుంది. ఈ సీజన్‌లో పత్తితోపాటు ఇతర పంటల్లో దిగుబడులు ఆశించిన స్థాయిలో రాలేదు. భారీ వర్షాలు, తెగుళ్లు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇతర జిల్లాలతో పోలిస్తే విస్తీర్ణం ఎక్కువే ఉన్నా.. దిగుబడులను సాధించడంలో జిల్లాలు వెనుకబడిపోయినట్లుగా గణాంక శాఖ అంచనాల్లో వెల్లడైంది. జిల్లాలో ప్రధాన పంట పత్తి. అలాంటిది ఈ ఏడాది ఆశించిన దిగుబడులు రాలేదు. అధిక వర్షాలతో ఎదుగుదల లోపించి తెగుళ్ల ఆశించి రైతులు నిండా మునిగారు. సాగులో ఆదిలాబాద్ జిల్లా రెండో స్థానంలో ఉండగా, దిగుబడుల్లో మూడో స్థానంలో ఉంది. అత్యధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా రైతులు ఎకరాకు 8.06 క్వింటాళ్లు సాధించగా, ఆదిలాబాద్ జిల్లాలో 3.87 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా, సగటున 5.42 క్వింటాళ్లు వచ్చినట్లుగా గణాంక శాఖ సర్వేలో తేలింది. కుమురం భీం జిల్లాలో 3.12 లక్షల ఎకరాల్లో సాగు కాగా, ఎకరాకు 5.72 క్వింటాళ్లు వచ్చింది. జిల్లాలో పత్తి తర్వాత సోయా సాగు ఎక్కువగా ఉంటుంది. కొన్నేళ్లుగా ఒకే విత్తన రకాన్ని సాగు చేయడం, కాలం కలిసి రాకపోవడం, తెగులు సోకడం, విత్తన లోపం, కాత దశలో వర్షాలు కురవడంతో దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. రాష్ట్రం మొత్తంలో సోయా సాగులో ఆదిలాబాద్ మొదటి స్థానంలో ఉంది. నిర్మల్ జిల్లా రెండో స్థానంలో ఉంది. దిగుబడుల విషయంలో నిర్మల్‌లో ఎకరాకు 9.15 క్వింటాళ్లు రాగా, ఆదిలాబాద్‌లో 7.27 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది వరి : అత్యధిక దిగుబడులు కామారెడ్డి జిల్లా రైతులు సాధించారు. ఎకరాకు 24.19 క్వింటాళ్లు రాగా, వరి సాగు చేసే నిర్మల్ జిల్లాలో 20.25 క్వింటాళ్ల దిగుబడి రాగా మంచిర్యాలలో కేవలం 16.39 క్వింటాళ్లు వచ్చింది. మొక్కజొన్న : నిర్మల్ జిల్లాలో 96 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగైంది. రాష్ట్రం మొత్తంలో నిర్మల్ జిల్లాలో ఎకరాకు 34.39 క్వింటాళ్ల దిగుబడితో మొదటి స్థానంలో ఉంది.కంది : ఆదిలాబాద్ జిల్లాలో కంది 89 వేల ఎకరాల్లో, నిర్మల్ జిల్లాలో 67 వేల ఎకరాల్లో పండించారు. ఖమ్మం జిల్లాలో ఎకరాకు 4.13 క్వింటాళ్లు దిగుబడి రాగా, ఆదిలాబాద్ జిల్లాలో కేవలం 3.61 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

తగ్గిన రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం

విజయనగరం :రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించింది. నాలుగేళ్లుగా ఏటా తగ్గుతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్యే ఇందుకు నిదర్శనం. ఎప్పుడూ లేని నిబంధనలను ఈ ప్రభుత్వం తెరపైకి తీసుకురావడమే ఈ పరిస్థితికి కారణమని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. జిల్లాలో వందలాది మంది ఈ వ్యాపారంపై ఆధారపడి బతుకుతున్నారు. భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరగక అప్పులు చేసుకుని జీవనం సాగిస్తున్నవారు ఉన్నారు. మరోవైపు అపార్ట్‌మెంట్, గ్రూప్‌హౌస్‌ల నిర్మాణం కూడా ఎక్కడికక్కడ ఆగిపోయే పరిస్థితి నెలకొంది. నిర్మాణ వ్యయం పెరిగిపోవడం ఒక ఎత్తయితే.. నిబంధనలు గుదిబండగా మారుతున్నాయి. పదేళ్లు దాటి 40 ఏళ్లుగా ఉన్న పంచాయతీ లే అవుట్‌లలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కూడా నిబంధనలు పెట్టడంతో కొనుగోలు దారులు రాక, అమ్మకాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రోడ్డు నిబంధనలు అమల్లోకి తీసుకురావడం, వీఎంఆర్‌డీఏ అనుమతులు తప్పనిసరి చేయడం, పాత లేవుట్‌లు కొనుగోలు చేసేందుకు కూడా ముందుకు రాకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తంభించింది. ఈ ప్రభావం రిజిస్ట్రేషన్ శాఖపై పడింది. గతంలో వున్న గ్రూప్‌హౌస్ కొనుగోలులో కూడా ప్లాన్ అనుమతులు తప్పనిసరి చేయడంతో రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. రాజాం, బొబ్బిలి, భోగాపురం, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, నెల్లిమర్ల, ఎస్.కోట, తెర్లాం, విజయనగరం (ఆర్వో), విజయనగరం (వెస్ట్) ఉండగా వీటి పరిధిలో నిత్యం రిజిస్ట్రేషన్లు జరిగేవి. కొన్నేళ్లుగా పరిస్థితి మారుతూ వస్తోంది. రిజిస్ట్రేషన్‌లు గణనీయంగా తగ్గిపోవడంతో ఆదాయం కూడా పడిపోయింది. జిల్లాలోని 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నాం. 2021–22 కన్నా, 2022–23లో ఆదాయం తగ్గింది. వీఎంఆర్‌డీఏ పరిధిలోని లేఅవుట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నాం. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆశించిన స్థాయితో సాగక రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం తగ్గింది. నాలుగేళ్లుగా వ్యాపారం ముందుకు సాగడం లేదు. కొనుగోళ్లు, అమ్మకాలు తగ్గిపోయాయి. నాలాంటి వారు ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాక్యుమెంట్ రైటర్లు, వారి సహాయకులదీ ఇదే పరిస్థితి. ఈ దుస్థితికి కరోనా ప్రభావం కొంతైతే, ప్రభుత్వ విధానాలు మరో కారణం. గ్రామాలు, నగర శివార్లలో 20 నుంచి 30 ఏళ్ల కిందట వ్యవసాయ భూముల్లో పంచాయతీ అనుమతులతో లే అవుట్‌లు వేశారు. ఇప్పుడు వీఎంఆర్‌డీఏ పరిధిలోకి రావడంతో వీటిని కూడా కన్వర్షన్ చేయాలని నిబంధనలు కఠినతరం చేశారు. నిర్మాణ రంగం కుదేలైపోయింది. బిల్డింగ్ అనుమతుల కోసం 14 శాతం డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేస్తున్నారు.

బొబ్బిలి ప్రాంతంలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు

బొబ్బిలి : బొబ్బిలి పట్టణ, మండల పరిధిలో మట్టి అక్రమ తవ్వకాలకు అంతులేకుండా పోయింది. చెరువులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు అనే తేడా లేకుండా పెద్దఎత్తున మట్టిని కొల్లగొడుతున్నారు. మాఫియాను తలపించేలా అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్న అపవాదును అధికారులు మూటగట్టుకుంటున్నారు. ఎక్కడా మట్టి తవ్వకాలకు అనుమతులు తీసుకున్న దాఖలాల్లేవు. రాత్రి వేళల్లో యథేచ్ఛగా మట్టి వ్యాపారం సాగుతోంది. అర్ధరాత్రి వేళ కోటి చెరువు ప్రాంతంలో అక్రమ తవ్వకాలపై ఇటీవల స్థానిక న్యాయవాది అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేసి అడ్డుకోగలిగారు. గ్రోత్‌సెంటర్‌ను ఆనుకొని ఉన్న స్వామివారి చెరువు, మెట్టవలస, పనుకువలస, ఎం.బూర్జివలస, రామన్నదొరవలస, గొల్లపల్లి, పాతబొబ్బిలి, అప్పయ్యపేట, రంగరాయపురం, గున్నతోటవలస తదితర ప్రాంతాల్లో మట్టి అక్రమ తవ్వకాలు అడ్డూ అదుపులేకుండా సాగుతున్నాయి. అందుకు సంబంధించిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బొబ్బిలి– రామభద్రపురం ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో అనధికారిక లేఅవుట్లు వెలుస్తుండడంతో వాటి అభివృద్ధి కోసం మట్టి అక్రమ తవ్వకాలు పెచ్చుమీరాయి. ఈ వ్యాపారం మూడు పూలు.. ఆరుకాయలుగా సాగుతోంది. అయితే మట్టి కోసం చెరువుల్లో విచక్షణారహితంగా తవ్వేస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు ఆ గుంతలు నీటితో నిండిపోయి ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. పశువుల కాపరులు, పశువులు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక గ్రోత్ సెంటర్ సమీపంలో ఏపీఐఐసీకి చెందిన ఖాళీ భూముల్లో కూడా మట్టి అక్రమార్కులు తడాఖా చూపిస్తున్నారు. టిడ్కో లేఅవుట్‌కు వెళ్లే దారిలో రామన్నదొరవలస గిరిజన భూముల్లో రాత్రి వేళల్లో యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నారు. దీనిపై ఏపీఐఐసీ అధికారులు సంబంధిత అధికారులకు, పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. నిఘా ఉన్న రోజుల్లో మట్టి తవ్వకాలకు విరామం ఇచ్చి, కొద్ది రోజులు పోయాక మళ్లీ తమ పనిని కానిస్తున్నారు. రంగరాయపురం గ్రామ సమీపంలో అక్రమ మట్టి తవ్వకాలపై ఇటీవల గనుల శాఖాధికారులు దాడులు చేసి రెండు వాహనాలను పట్టుకొని రూ.4,400 అపరాధ రుసుం విధించారు. రూపాయల్లో వేసే ఫైన్‌లు ఏమీ కాదని స్థానికులు పెదవివిరుస్తున్నారు. మాకు కూడా సమాచారం ఉంది. ఆర్ఐ, వీఆర్ఓ, పోలీసులతో కూడిన ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి మట్టి అక్రమ తవ్వకాలను కట్టడి చేస్తాం. అనుమతి లేకుండా మట్టి తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకుంటాం.

ప్రధాన రోడ్డును తక్షణమే వేయాలి : సిపిఎం

ఒర్వకల్లు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPM
మండల కమిటి, ఓర్వకల్లు.

ఓర్వకల్లు : సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని అన్ని గ్రామాలలో సిసి రోడ్లను నిర్మించాలని రోడ్డుపై నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు చంద్రబాబు నాయుడు మధుసూదన్ లు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా రోడ్డు సక్రమంగా లేక గుంతల మయమై ప్రజలు రోడ్డుపైన నడవాలంటేనే భయపడే పరిస్థితికి వచ్చిందని అన్నారు. వర్షాకాలం కావడంతో వర్షం పడిందంటే కాలు మోపడానికి చందు లేకుండా నీళ్లు నిలువ ఉండి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడే కాకుండా అనేక ప్రాంతాలలో బైరెడ్డి కాలనీలో నీళ్లు నిల్వ ఉండి మురికి కాలువలా ప్రవహిస్తున్నాయని వీటివల్ల ప్రజలు దోమల బారిన పడి మలేరియా డెంగీ టైఫాయిడ్ వివిధ రకాల జబ్బుల బారినపడి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇవే కాకుండా అనేక గ్రామాలలో కాలనీలలో సిసి రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు కేతవరం నుండి గార్యపురం వరకు తిప్పాయపల్లె నుండి శకనాల వరకు రోడ్లు విపరీతంగా గుంతలు పడి చెడిపోయాయని వీటన్నింటినీ తక్షణమే రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్నా ఏ గ్రామంలో రోడ్డు వేయలేదని పేపర్లలో టీవీలలో ప్రకటనలు తప్ప గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమాలి నాయకులు రాజు ఎల్ల రాజు ఆటో నాయకులు స్వాములు కార్మికులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు శత శాతం పూర్తి చేయాలి

కాకినాడ :కాకినాడ జిల్లాలో రబీ పంటకు సంబంధించి ఈ–క్రాప్ నమోదు శతశాతం పూర్తి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి కలెక్టర్లు, జేసీలు, అధికారులతో అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జేసీ ఇలక్కియ, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. భూముల రీ–సర్వే, స్పందన, ఈ–క్రాప్ నమోదు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం, జాతీయ రహదారులకు భూసేకరణ తదితర అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 25లోగా జిల్లాలో ఈ–క్రాప్ నమోదు పూర్తి చేయాలన్నారు. మత్స్య, ఉద్యాన, పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలోజరుగుతున్న పనుల ప్రగతిపై ఆరా తీశారు. సమావేశంలో డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, సీపీవో పి.త్రినాథ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, జిల్లా గృహ నిర్మాణ అధికారి బి.సుధాకరపట్నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, కాకినాడ మున్సిపల్ కమిషనర్ కె.రమేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా భవనాలకు శ్రీకారం..



చెన్నూరు: మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారికి ఆర్థిక దన్నుగా నిలుస్తోంది. వారు సర్కారు నుంచి పొందుతున్న రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. ఆర్థిక ఎదుగుదలలో సమావేశాల నిర్వహణ చాలా కీలకం కాగా వీరికి నీడ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.ఇళ్లు, పాఠశాలలు,చెట్ల కింద ఇబ్బంది పడుతూ సమావేశాలు ఏర్పాటు చేసుకునే మహిళలకు అండగా నిలవాలని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ సంకల్పించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సమ్మక్క–సారలమ్మ పేరిట మహిళ భవనాల నిర్మాణాలు చేపట్టారు. చెన్నూరు నియోజకవర్గంలో తొలివిడతగా 58 గ్రామాలను ఎంపిక చేసి ఒక్కో భవనానికి రూ.18 లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు.

ఇసుక దొరక్క.. నిర్మాణం సాగక

చిత్తూరు : జిల్లాలోని గృహ లబ్ధిదారులను ఇసుక కొరత వేధిస్తోంది.. ఫలితంగా నిర్మాణాలు మందగమనంలో సాగుతున్నాయి. వ్యయం పెరిగి అదనపు భారం పడుతోంది.. ఆర్థిక స్థోమత ఉన్న వ్యక్తులపై ఈ ప్రభావం పెద్దగా లేకున్నప్పటికీ ప్రధానంగా పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. వారు ట్రాక్టర్ డ్రైవర్లను ఒకట్రెండు రోజులపాటు రేవుల్లో ఉంచితేనే ఇసుక లభిస్తోంది. ఇందుకు అదనంగా ఖర్చవుతుండటంతో మధ్యలోనే నిర్మాణాలు వదిలేస్తున్నారు. అదే ప్రభుత్వం చెప్పిన ధరకు తక్కువ సమయంలోనే ఇసుక అందేలా చర్యలు తీసుకుంటే నిర్మాణాలు జోరుగా సాగే అవకాశం ఉంది. 'నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు'లో భాగంగా 2020–21లో జిల్లావ్యాప్తంగా 72,272 ఇళ్లు మంజూరు కాగా డిసెంబరు చివరినాటికి 17 వేలు మాత్రమే పూర్తయ్యాయి. ఇదే క్రమంలో సచివాలయాలు, ఆర్‌బీకేలు, ఆరోగ్య కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం యంత్రాంగాన్ని ఆదేశించింది. వీటికితోడు 'నాడు– నేడు' పనులూ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఒత్తిడి తెస్తోంది. ఇందుకు తగ్గట్టు ఇసుక లభ్యత లేకపోవడంతో 'నాడు– నేడు' పనులు మందగించాయి. లే ఔట్లలోని ఇళ్లకూ ప్రభుత్వమే ఇసుక సరఫరా చేయాల్సి ఉన్నా అవసరాల మేరకు ఇవ్వడం లేదు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వద్ద టోకెన్లు తీసుకుని ఉచితంగా పొందవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. ఇది కొందరు అక్రమార్కులకు వరంలా మారింది. పేదల ఇళ్ల మాటున ఇసుకను ప్రైవేటుగా నిర్మాణాలు చేసుకుంటున్నవారికి విక్రయిస్తున్నారు. మరికొందరు పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నారు. పూతలపట్టు మండలం వావిల్‌తోట రేవులో పేదలు ఇళ్లు నిర్మించుకోవడానికే ఇసుక తవ్వాల్సి ఉండగా.. స్థానిక వైకాపా నాయకులు వేరే వ్యక్తులకు అమ్ముతూ రూ.లక్షలు ఆర్జిస్తున్నారు. నగరి నియోజకవర్గంలోని కుశస్థలి నది వద్ద ఇదే తంతు జరుగుతోంది. పుంగనూరు మండలం చదళ్లలో గతంలో ఇసుక రేవు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇక్కడ ఇసుక అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో గృహ నిర్మాణదారులు చిత్తూరు నుంచి తెప్పించుకుంటున్నారు. ఒక టిప్పర్‌కు రూ.25వేల వరకు చెల్లిస్తున్నారు. సమీపంలో ఇసుక రేవు ఉంటే ఇంత ఖర్చు పెట్టే పరిస్థితి తప్పుతుంది. పలమనేరు నియోజకవర్గంలో స్టాక్ పాయింట్ ఉన్నా వర్షాకాలంలో మాత్రమే ఇక్కడ విక్రయాలు సాగుతాయని స్థానికులు చెబుతున్నారు. సచివాలయ సిబ్బంది మాత్రం గృహ నిర్మాణాలు మొదలుపెట్టకపోతే పట్టాలు వెనక్కు తీసుకుంటామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు.

దళారుల మాట.. నష్టాల బాట

చిత్తూరు :నగరి మండలం మాంగాడుకు చెందిన రైతు వెంకటయ్య ఏడాది క్రితం ఐదెకరాల్లో చెరకు సాగు చేశారు. మధ్యవర్తుల ద్వారా చెరకు తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సాగర్ చక్కెర ఫ్యాక్టరీ టన్నుకు రూ.2,825 చెల్లిస్తోంది. రైతులకు ఏజెంట్లు రూ.2200 చెల్లించి చేతులు దులుపుకొంటున్నారు. మధ్యవర్తులు రవాణా కింద వాహన యజమానులకు టన్నుకు రూ.200 చెల్లించి మిగిలిన మొత్తాన్ని కాజేస్తున్నారు. ఈ లెక్కన 40టన్నుల దిగుబడి వస్తే రైతు ఎకరానికి రూ.17వేలు నష్టపోతున్నాడు. ఐదెకరాలకు రూ.85వేలు రైతు కష్టం ఏజెంట్ల పాలైంది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం 10వేల హెక్టార్లలో చెరకు పంట సాగవుతోంది. సరాసరిన దిగుబడి 8.50 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా. జిల్లాలో ఒక్క ఎస్ఎన్‌జే షుగర్స్ క్రషింగ్ చేస్తోంది. మిగిలిన మూడు ప్రైవేటు, రెండు సహకార రంగంలోని కర్మాగారాలు మూతపడ్డాయి. అధికారంలోకి రాగానే చక్కెర కర్మాగారాలు పునఃప్రారంభిస్తామని అప్పట్లో జగన్ పాదయాత్ర సమయాన గొప్పలు చెప్పారు. అధికారంలోకి వచ్చాక కమిటీ వేసి నివేదించినా అది బుట్టదాఖలై ఫ్యాక్టరీలు పునః ప్రారంభం కాలేదు. దీంతో జిల్లాలోని చెరకు రైతులు తమిళనాడు, తెలంగాణ, గోదావరి జిల్లాలోని ఫ్యాక్టరీలకు చెరకు తరలించి నష్టాలపాలవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సహకార రంగంలో చిత్తూరు, గాజులమండ్యంలో శ్రీవెంకటేశ్వర షుగర్ ఫ్యాక్టరీలు, ప్రైవేటులో నిండ్రలో నేటమ్స్, పుంగనూరులో వాణి, ఎస్ఆర్‌పురంలో ఎస్ఎన్‌జే, బీఎన్ కండ్రిగలో మయూరి షుగర్స్ ఉన్నాయి. కాలక్రమంలో సహకార రంగంలో నడుస్తున్న రెండు ఫ్యాక్టరీలు, ప్రైవేటు రంగంలో ఉన్న మయూరి, వాణి, నేతమ్స్ మూతపడగా ఎస్ఎన్‌జే షుగర్స్ నడుస్తోంది. నిరుడు ఈ ఫ్యాక్టరీ 7.50 లక్షల మెట్రిక్ టన్నులు.. ప్రస్తుతం 3.50లక్షల మెట్రిక్ టన్నులు క్రషింగ్ చేసింది. ఇంకా నాలుగు నెలలు నడిస్తే మరో 3.50లక్షల మెట్రిక్ టన్నులు క్రషింగ్ చేస్తుందని అధికారుల అంచనా. ఈ ఏడాది జనవరి తర్వాత ఎండలు పెరిగితే చెరకు బరువు తగ్గి దిగుబడిలో తేడా ఉంటుంది. అప్పటిలోగా చెరకు తరలించాలని రైతులు ఏజెంట్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి. దీన్ని మధ్యవర్తులు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. తమినాడులోని తిరువాలాంగాడు, సెంజి, గోదావరి జిల్లాలోని ఉయ్యూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్‌లోని ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. తమిళనాడులో టన్నుకు రూ.3,200, తెలంగాణలో రూ.3,750 చెల్లిస్తున్నారు. రవాణా ఛార్జీలు తడిసి మోపెడవుతున్నా చేసేదిలేక పంటను తరలిస్తున్నారు.

పొలంలో బీట.. రైతు కన్నీట..

తాళ్లరేవు: అన్నదాతలను అన్నివిధాలా.. ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పుకొనే పాలకులకు పొలం నోరు తెరిచినట్లు.. నెర్రెలుతీసి నీరడుగుతుంటే.. కరుణ కలగడం లేదని కలత చెందుతున్నారు కర్షకులు. చి'వరి' భూముల చుక్క నీరందడం లేదని చిన్నబోతున్నారు. రైతన్నలు పంట దక్కేదెలా.. పెట్టుబడులు వచ్చేదెలాగని రాత్రింబవళ్లు.. కలవర పడుతుంటే.. భరోసా ఇచ్చే ప్రజాప్రతినిధులు, నాయకులు కరవయ్యారని కన్నీరుమున్నీరవుతున్నారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగి టైలాండ్ ప్రాంతంలో 350, గ్రాంటు, ఉప్పంగల ప్రాంతాల్లో 2,500 ఎకరాల్లో శివారు భూములకు నీరందడం లేదని వరి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కరప మండలం పాతర్లగడ్డ నుంచి చొల్లంగి వరకు పంట కాలువకు ఇరువైపులా సిమెంట్ గోడ నిర్మించారు. దీంతో చివరి భూములకు సాగునీరందక ఏటా పంట నష్టపోతున్నామని రైతులు కట్టా త్రిమూర్తులు, గర్రె లక్ష్మీనారాయణ, ఈతమూడి రాఘవ, శ్రీపాదం సత్యనారాయణ, గండి శ్రీను, కందిళ్ల రాజు, గండి మణికంఠ, కడియాల ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. నీరందక బీటలుతీసి వరి దుబ్బులు నాశనమవుతున్నాయని, జలవనరులశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. రబీ నాట్లేసి 25 రోజులవుతున్నా.. ఒక్కరోజూ నీరందించలేదని చెబుతున్నారు. టైలాండ్ భూముల్లో వరి పండించడమే కష్టం. భూమిని నమ్ముకోవడంతో 40 ఏళ్లనుంచి పదెకరాల్లో సాగు చేస్తున్నాం. చివరి భూములకు సాగునీరందక అప్పుచేసి పంట పండించినా.. ఆశించిన దిగుబడి రావడం లేదు. ప్రస్తుతం పొలాలన్నీ బీటలుతీశాయి. దాళ్వాలో వరి పంటకు రెండు నెలలపాటు ఎదురయ్యే సాగునీటి ఎద్దడి నివారణ చర్యల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులను నియమించాలి. ఎగువ ప్రాంతాల్లో అక్రమంగా తూరలు మూసేసి, ఇంజిన్లతో నీరు చోరీ చేయడాన్ని నివారించి, పది రోజులపాటు చివరి భూములకు సాగునీరందిస్తే పంటలు జీవం పోసుకుంటాయి.

గూడు కట్టుకుంటున్న అక్రమాలు..?

తాండూరు:పోచంపల్లిలో సీలింగ్ భూమిలో చేపట్టిన నిర్మాణాలు బెల్లంపల్లి ఏరియాలోని మంచిర్యాల, కుమురం భీం జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మూతపడిన గోలేటి1, 1ఏ, 2 బొగ్గు బావులను కలుపుకొని గోలేటి ఉపరితల గని ఏర్పాటుకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ముగిసింది. త్వరలోనే ఓబీ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో తాండూరు మండల పరిధిలో గతంలో మూసేసిన ఎంవీకే 1, 2, 3, 5, 6 బొగ్గు బావులన్నింటినీ కలిపి మహావీర్‌ఖని ఓపెన్‌కాస్టు చేసేందుకు సింగరేణి యాజమాన్యం సమాయాత్తమవుతోంది. భవిష్యత్తులో రెండు ఉపరితల గనుల ద్వారా సుమారు 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే అదనుగా భావిస్తున్న కొంత మంది అక్రమార్కులు పరిహారం గూళ్లకు తెరతీశారు. గని ఏర్పాటయ్యే ప్రాంతాల్లో సీలింగ్, ఇతరత్రా భూములు కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. కొత్త ఉపరితల గని ఏర్పాటు నేపథ్యంలో తాండూరు మండల పరిధిలో మూతపడిన గనులకు సమీపంలోని ఎంవీకే 5ఇంక్లైన్, కొత్తగూడెం, ఎంవీకే 3ఇంక్లైన్, పోచంపల్లి, నీలయపల్లి, ఒడ్డెర కాలనీ, మాదారం టౌన్‌షిప్, పెగడపల్లి గ్రామాలు ముంపునకు గురవనున్నాయి. ఈ గ్రామాలే కేంద్రంగా పరిహారపు గూళ్ల నిర్మాణాల దందా మొదలైంది. మహావీర్‌ఖని ఉపరితల గని ఏర్పాటు కానుండటంతో మాదారం, 3ఇంక్లైన్, నీలయ్యపల్లి, కొత్తపల్లి గ్రామ పంచాయతీల పరిధుల్లో సుమారు 100వరకు పరిహారపు గృహాలు వెలిశాయి. కొంత మంది ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆ ప్రాంతాల్లోని సీలింగ్, ఇతర భూములను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసి ఆశావహులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. మరికొందరైతే పరిహారపు గూళ్ల నిర్మాణంతో పాటు ఇంటి అనుమతులు తామే చూసుకుంటామని చెప్పి ప్లాట్లు విక్రయించి ఇళ్లు నిర్మించారు. మాదారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 15లోని సీలింగ్ భూమిలో నిర్మించిన కొన్ని నివాసాలకు పాత పంచాయతీ పేరు మీద ఇంటి నెంబర్లు తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అందులో ఇద్దరు ప్రజాప్రతినిధులు, మరో ఇద్దరు నాయకులు చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. ఆయా గ్రామ పంచాయతీ అధికారులు ఈ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్లయితే అనర్హులు కూడా పరిహారం పొందేందుకు మార్గం సుగమమం చేసినట్టవుతుంది. రెవెన్యూ, పంచాయతీ అధికారులు ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, నిర్మాణాల తీరుపై వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
SS Printers, (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**